RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్హి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 170 పేజీలు: 08 శుక్రవారం05 డిసెంబర్2025

## రెండేళ్లలో అభివృద్ధి చూపించాం

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పంటనష్టం ఇవ్వలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేల పంటనష్టం ఇస్తుంది. మిగిలిన రైతులకు నివేదిక ఆధారంగా పంటనష్టం చెల్లిస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేయోచ్చో.. రెండేళ్లలో చేసి చూపించాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, సబ్సిడీ గ్యాస్ %-% నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రూ.21 వేల కోట్లకు పైగా రుణమాఫీ, సన్నాలకు రూ. 500 బోనస్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు.



## క్వాంటం సిటీ గా హైదరాబాద్

ప్రజా గొంతుక డెస్క్ క్వాంటం సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.క్వాంటం టెక్నాలజీలోతెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించామన్నారు




## ఎర్ర బస్సు ఎరుగని ప్రాంతంలో ఎయిర్ బస్సు దింపుతాం

ప్రజా గొంతుక డెస్క్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఎన్నికలు అయ్యాక ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యమన్నారు. 2ఏళ్ల లో ఒక్క రోజైనా సెలవు తీసుకున్నానా అని ఆయన వ్యాఖ్యానించారు. చిన్న వయస్సులోనే అన్ని అవకాశాలు ఇచ్చారని, నిరంతరం శ్రమ చేస్తూనే ఉన్ననన్నారు సీఎం రేవంత్. దేవుడి సంకల్పం ఉంటే అన్ని సాధిస్తామని, తెలంగాణ రాష్ట్రానికి సీఎం గా రెండేళ్లు ఎలాంటి ఆటంకాలు లేకుండా పాలన సాగిందని ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామని, బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ నగేష్ లను సభ వేదిక పైన మాట్లాడించామన్నారు. ఎందుకు అంటే మా లాగే వారిని ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, గతంలో ప్రతిపక్షం వాళ్ళను సంచివాలయంకు రానివ్వలేదు, ఇపుడు అలాంటి లేదు ఉండదని ఆయన వెల్లడించారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయం ఉండాలి కదా.. ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్టు ఉండాలి గా ఎయిర్ పోర్టు ఉండాలి అని ఆలోచించామన్నారు. నేను కాంగ్రెస్ పార్టీ అయి ఉండ వచ్చు.. ఏడాది లోపు ఎయిర్ పోర్టు పనులు ప్రారంభిస్తాం.. ఎర్ర బస్సు ఎరుగని ప్రాంతం లో ఎయిర్ బస్సు దింపు తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు






## ప్రజల కోసమే పనిచేస్తా....

ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో ఉద్వేగంగా మాట్లాడారు. తమ కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి మరింత బలాన్ని చేకూర్చిందని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలకు మంచి గుర్తింపు అనేది వారు కష్టపడి పనిచేస్తేనే వస్తుందని స్పష్టం చేశారు. నేను నా గుర్తింపు కోసం పనిచేయను. ప్రజల కోసం మాత్రమే పనిచేస్తా, అని గట్టిగా చెప్పారు. తనకు పదవి అనేది కేవలం అలంకరణ కాదని, అదొక పెద్ద బాధ్యత అని ఆయన తెలిపారు.

## కేరళ వ్యక్తికి జాక్‌పాట్




ప్రజా గొంతుక డెస్క్ సౌదీలో నివసిస్తున్న కేరళ వ్యక్తికి అదృష్టం కలిసివచ్చింది. గత 15 ఏళ్లుగా లాటరీ కొంటున్న కేరళకు చెందిన రాజన్ ఏకంగా రూ. 60 కోట్ల లాటరీని గెలుచుకున్నాడు. అబుదాబిలో జరిగిన బిగ్ టిక్కెట్ అబుదాబి డ్రాలో 25 మిలియన్ దిర్హామ్ - అంటే భారతంలో సుమారు రూ. 60-61 కోట్లు గెలిచాడు.

## డిస్కౌంట్ వార్తలన్నీ ఫేక్




ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ సిటీ పోలీసులు స్పందించారు. పలు సామాజిక మాధ్యమాలలో ప్రచారం అవుతున్న వార్తలు అవాస్తవమని సిటీ పోలీసులు స్పష్టం చేశారు. 100 శాతం డిస్కౌంట్ అనేది ఫేక్ అనిఈ విషయంపై ట్రాఫిక్ పోలీసులు ఎటువంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదని పేర్కొన్నారు.రోజు (డిసెంబర్ 13) ఎలాంటి లోక్ అదాలత్ లేదని తప్పుడు సమాచారాన్ని షేర్ చేయవద్దని కోరారు.ఇది కేవలం నకిలీ వార్త అని ఎక్స్ వేదికగా తెలియజేశారు. ఇలాంటి ప్రచారం పట్ల, సమాచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం05 డిసెంబర్2025

# నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా గురువారం డిసెంబర్ 4, 2025:రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని భీమారం మండలంలో భీమారం, పోలంపల్లి, ఆరేపల్లి గ్రామాలకు భీమారం గ్రామపంచాయతీ, బూర్గుపల్లి, నర్సింగాపూర్ (బి) గ్రామాలకు బూర్గుపల్లి గ్రామపంచాయతీ, దాంపూర్, ధర్మారం, కాజిపల్లి గ్రామాలకు కాజిపల్లి గ్రామపంచాయతీ లలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, సి.ఐ. నవీన్ లతో కలిసి సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఒక్కలవకాశంఇవ్వండిఅభివృద్ధిపదం లో నడిపిస్తా మీ సర్పంచ్ అభ్యర్థి దేవేందర్ నాయక్

ప్రజా గొంతుక ప్రతినిధి జి రమేష్ నాయక్స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం చిల్పూర్డిసెంబర్ 04కొండాపూర్ గ్రామంలో జరిగే సర్పంచ్ మరియు వార్డుల మెంబర్ల ఎన్నికల్లో ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లపుడూ గ్రామానికి అండగా ఉండి సేవ చేస్తానని కొండాపూర్ బి ఆర్ ఎ స్ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు దేవేందర్ నాయక్ అన్నారు మరియు గ్రామ రూపురేఖలు మారుస్తానని గ్రామ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతు సేవ చెయ్యడంమే లక్యంగా మీ ఇంటి పెద్ద కొడుకుగా వచ్చాను నన్ను ఆశీర్వదించి ఓటేయండి మీ అందరి చల్లని దీవేనాలే నాకు శ్రీ రామ రక్ష అన్నారు సర్పంచ్ ఎ స్ టీ కి కావడంతో తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద మనసుతో అలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశల వారీగా పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా అభిరవృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు తెలిపారు బి ఆర్ ఎ స్ పార్టీ కట్టుబడి అతితంగా తాను పని చేస్తానని పేర్కొన్నారు ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే ప్రజలు తెలుసుకొని ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని బిఆర్ఎస్ అభ్యర్థి గుగులోతు దేవేందర్ నాయక్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎ స్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు




## హాలియా మర్కస్ మస్జిదే మునవ్వర

### మస్జీద్ పుణ నిర్మాణ ప్రారంభోత్సవ ఆహ్వానం....

ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర జమియత్ ఉలెమాయే హింద్ అధ్యక్షులు,నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:04 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదరులకు తెలియజేయునది తేదీ 05-12-2025 శుక్రవారం నాడు హాలియాలో గల మర్కస్ మస్జిద్ మస్జిదే మునవ్వర మస్జీద్ పుణః నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంది కావున ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర జమియత్ ఉలెమాయే హింద్ అధ్యక్షులు,నాజీమ్ దారుల్ ఉలూమ్ నల్గొండ జనాబ్ హాజరత్ మౌలానా సయ్యద్ ఏసానుద్దీన్ ఖాస్మి విచ్చేయుచున్నారు వీటితోపాటుగా నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ ,ఉలేమా ఏ దిన్లు హాజరవుతున్నారు కావున నాగార్జునసాగర్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదరులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి నోట్: ఇదే రోజున జనాబ్ మౌలానా ఏసానుద్దీన్ ఖాస్మి తెలంగాణ రాష్ట్ర జమియత్ ఉలేమాయే హింద్ అధ్యక్షునిగా ఎన్నికై మొదటిసారిగా మన హాలియా కు విచ్చేయుచున్న సందర్భంగా మధ్యాహ్నం 12:30 గంటలకు అలీ నగర్ నుండి హాలియా వరకు భారీ బైక్ ర్యాలీ కలదు కావున యువకులు పెద్దలు ముస్లిం మైనార్టీలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము అందరూ కూడా మధ్యాహ్న భోజనం చేసుకొని రావాల్సిందిగా విన్నపం



## దుగ్గొండి మండలం లోని బిఆర్ఎస్ పార్టీ లోకి పలువురి చేరికలు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి (డి కుమార్)దుగ్గొండి మండలం రేఖంపల్లి గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు కొలుగూరి కరుణాకర్, ఇజ్జగిరి చేరాలు గార్లను నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగిందివీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, రేకంపెల్లి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నీరటి మురళి,రేఖంపల్లి మాజీ ఎంపీటీసీ రంపిసా సోనీ రతన్, రేకంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఇమ్మడి విజేందర్, మాజీ సొసైటీ డైరెక్టర్ ఇజ్జగిరి రాజన్న, దుగ్గొండి మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంద శ్రీనువాసు, రేకంపల్లి గ్రామం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఈసంపల్లి నాగలక్ష్మి -రాజు, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సొల్లేటి కొమురారెడ్డి, కానుగుల సుధాకర్, ఇజ్జగిరి రంజిత్, బిఆర్ఎస్ నాయకులు పొన్నం వంశీ , కొలుగూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా డిసెంబర్ 4, 2025:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాన భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా యువజన క్రీడ సేవల అధికారి హనుమంత్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడే బోల్లశోభ స్వామి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్.

బీసీ బిడ్డగా గెలిపించాలని పిలుపు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 03: మెదక్ జిల్లా. శివంపేట మండలం, గుండ్లపల్లి గ్రామానికి చెందిన బీసీ బిడ్డ బోల్ల శోభ స్వామి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ శుక్రవారం రోజున శివంపేట మండల కేంద్రం లోని ప్రజా పరిషత్ యందు నామినేషన్ దాఖలు చేయనున్నాడు సందర్భంగా గ్రామ ప్రజలు బిసి బిడ్డలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది.



## ఎన్నికలవేళ కారులో జోరు వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ లో చేరిక

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట, (డి కుమార్) కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముత్యాలమ్మ తండా గ్రామస్తులుతండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి మరియు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి మద్దతు నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీనామా చేసి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు...ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ముత్యాలమ్మ తండా నుండి లకావత్తు రవి మాజీ ఉపసర్పంచ్ మరియు బానోతు సురేష్ బానోతు వీర బానోతు హున బానోతు ఏరియా జాటోతు అమర్ సింగ్ భానోతు రమేష్ నునావతు ఏరియా బానోతు విగ్నేష్ బోడ సోములు మరియు తండా పెద్దలు పాల్గొన్నారు




## హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మిషన్ వాత్సల్య పథకం అవగాహన సదస్సు....

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: డిసెంబర్:04 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ కార్యాలయం సమావేశ మందిరం నందు .మున్సిపల్ కమిషనర్ యం. రామదుర్గారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వార్డు స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మొదటి శుక్రవారం రోజున కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ యొక్క బాధ్యతలు తెలియజేస్తూ ప్రధానంగా శిశు విక్రయాలు. బాల్యవివాహాలు .అక్రమ దత్తత బాలలపై లైంగిక వేధింపులు. జరగకుండా కృషి చేయాలని బాలల సమస్యలపై చర్చించి అట్టి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు బాలలపై లైంగిక వేధింపులు మరియు బాలల హక్కుల ఉల్లంఘనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098,పోలీస్ 100 ,కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, తదుపరి తల్లిదండ్రులు కోల్పోయిన 18 సంవత్సరముల లోపు బాలలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన బాలలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాలలకు స్పాన్సర్షిప్ ద్వారా ప్రతినెల రూపాయలు 4000 ఆర్థిక సహాయం పొందవచ్చు అని తెలియజేయడం జరిగింది ,అలాగే పిల్లలేని దంపతులు ఐసిడిఎస్ కార్యాలయం ద్వారా అప్లికేషన్ పెట్టుకొని పిల్లలను దత్తత తీసుకోవచ్చని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి, ఎ సి డి పి ఓ సువర్ణ,సూపర్వైజర్ రమాదేవి,డిసిపిఓ గణేష్, ఎల్ సి పి ఓ వెంకన్న, డి సి పి యు మహేష్,రమణి, టిఎం.సి పద్మ, వార్డు ఆఫీసర్స్ మరియు ఆర్ పి లు పాల్గొనడం జరిగింది......

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నర్సంపేట సమస్యలపై ముఖ్యమంత్రికి లేఖ రాసిన నాడెం శాంతి కుమార్

రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్, ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట టౌన్, (డి కుమార్)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డివిషయం : నర్సంపేట పట్టణం %-% నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రజావినతులు సమర్పణనర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి పథకాల శంకుస్థాపన కొరకు నర్సంపేటకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి స్వాగతం సుస్వాగతం నర్సంపేట నియోజకవర్గ ప్రజల తరఫున మా పట్టణ %-% ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ప్రజా సౌకర్యాల బలోపేతం కోసం కొన్ని అత్యవసర సమస్యలు మరియు అభివృద్ధి సూచనలను మీ దృష్టికి వినమ్రంగా సమర్పిస్తున్నాము.పట్టణ అభివృద్ధి %-% అత్యవసర ప్రజా సమస్యలు %ఽ% వినతులునర్సంపేట పట్టణ ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణంపట్టణంలో ట్రాఫిక్ తీవ్రంగా పెరిగి పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.దీనికి శాశ్వత పరిష్కారంగా ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయగలరు.పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు అవసరం.గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో రైతుల అభ్యర్థన మేరకు మాదన్నపేట చెరువు నుండి వరంగల్ రోడ్డు వరకు మూడు కోట్లతో పంట కాలువల లైనింగ్ పనులు జరిగినాయి.ఆ పనులు తప్ప ఇప్పటివరకు పెద్ద కాలువ రైతులను పట్టించుకున్న నాథుడే లేడు. మాదన్నపేట పెద్దకాలువ సుందరీకరణ %ఽ% లైనింగ్ కాలువ ఇరువైపులా లైనింగ్ పనులు చేపట్టి సుందరీకరించాలి.పట్టణ మురికినీరు చేరకుండా ప్రత్యేక డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలి.చివరి ఆయకట్టు రైతులకు నీరు అందేలా కాలువను పునరుద్ధరించాలి.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (%ఖ+ణ%) పూర్తి స్థాయి పూర్తి చేయడంఅసంపూర్తిగా ఉన్న %ఖ+ణ% పనులను శాశ్వతంగా పూర్తి చేసి పట్టణ ప్రజలకు రహదారి, కాలువ సమస్యలను తగ్గించాలి.మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ (గత ప్రభుత్వం మంజూరు %- ?%6 కోట్లు)ఆమోదించబడిన నిధుల పనులు మధ్యలో ఆగిపోయాయి. వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలి.ట్యాంక్ బండ్ వద్ద ఉన్న శివాలయ అభివృద్ధికి కూడా నిధులు కేటాయించాలి.ముఖ్య రహదారులు %ఽ% జంక్షన్ల అభివృద్ధిపెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రధాన కూడళ్లను పునర్వ్యవస్థీకరించాలి.వరంగల్ రోడ్డు నుండి మార్కెట్ యార్డ్ మీదుగా %-% మహబూబాబాద్ హైవే రహదారి వరకు రోడ్డు అభివృద్ధిఈ ప్రధాన రహదారికి ఇరువైపులా శాశ్వత %ఖ+ణ% నిర్మాణం అత్యవసరం.పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంనర్సంపేట పట్టణం కోసం శాశ్వత తాగునీటి పథకం అమలు చేయాలి.5 ఎకరాలలో పెద్ద పట్టణ పార్క్ నిర్మాణంపిల్లలు, మహిళలు, వృద్ధులు ఉపయోగించుకునే విధంగా వాకింగ్ ట్రాక్, ఆట స్థలాలు కలిగిన పెద్ద పార్క్ ఏర్పాటు చేయాలని వినతి.మాదన్నపేట చెరువు కట్టపై ప్రతి సంవత్సరం నిర్వహించి అయ్యప్ప స్వాముల పంబరట్టు %-% శాశ్వత సౌకర్యాల ఏర్పాటుప్రతి సంవత్సరం 15,000 మందికి పైగా పాల్గొనేందున:మెట్లు శాశ్వత స్టేజ్తాగునీరు, లైట్లు, టాయిలెట్ వంటి సౌకర్యాల కోసం నిధులు మంజూరు చేయాలి.ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం అభివృద్ధిమినీ స్టేడియంగా అభివృద్ధి చేసివాకింగ్ ట్రాక్ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి.పాకాల ఆడిటోరియం (గత ప్రభుత్వం మంజూరు %- ?%5 కోట్లు)చివరి దశలో నిధుల కొరతతో ఆగిపోయిన ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలి.జడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాలలో శాశ్వత వాకింగ్ ట్రాక్పట్టణ ప్రజల వినియోగం కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి.చెత్త సేకరణ వాహనాల పెంపుప్రస్తుతం ఉన్న ట్రాక్టర్లు సరిపోవడం లేదు.కనీసం 10 అదనపు చెత్త సేకరణ వాహనాలు మంజూరు చేయాలి, మున్సిపాలిటీ సిబ్బందిని పెంచాలి.శాశ్వత డంపింగ్ యార్డ్ నిర్మాణంనర్సంపేట మున్సిపాలిటీకి శాశ్వతమైన, పర్యావరణ అనుకూల డంపింగ్ యార్డ్ ఏర్పాటు అత్యవసరం.పశువుల దవఖాన నుండి%-%పుట్టల పంపు వరకు మార్గానికి సీసీ రోడ్డురైతులకు ప్రయోజనం కలిగే ఈ రహదారిని వెంటనే అభివృద్ధి చేయాలి.నెక్కొండ రోడ్ పెద్ద కాలువ %-% మాదన్నపేట రోడ్డు పెద్ద కాలువ వరకు కట్టపై రోడ్డుఅనేక గ్రామాల ప్రజలకు రాకపోకలకు అత్యవసరం కావున వెంటనే నిర్మించాలి.నర్సంపేట ఆర్టీసీ డిపోలో పాత బస్సులతో ప్రయాణ సమయంలో బస్సులు రిపేర్ వచ్చి ఆగిపోవడంవలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారుకావున అదనంగా 20 కొత్త బస్సులు కేటాయించాలి సీనియర్ సిటిజన్ల వెల్ఫేర్ సెంటర్ (1 ఎకరం)వృద్ధులకు శాశ్వత భవనం నిర్మించివారానికి ఒక్కసారి వైద్య పరీక్షలుఆరోగ్య సేవలు అందించాలి.పేదల కోసం 5 ఎకరాలలో భారీ కళ్యాణమండపంప్రైవేట్ ఫంక్షన్ హాళ్ల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద కళ్యాణమండపం నిర్మించాలని వినతి.నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయవలెనని వినతినర్సంపేట పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో చదువుకున్న నిరుద్యోగ యువతీ%-%యువకులు ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. వీరి ప్రతిభను పటిష్టపరచేందుకు, ఉద్యోగ అవకాశాలకు దారులు తెరవడానికి ప్రభుత్వం స్థాయిలో ప్రత్యేక శిక్షణ అవసరం ఉంది.అందువల్ల నర్సంపేట పట్టణంలోస్కిల్ డెవలప్మెంట్ %ఽ% ట్రైనింగ్ సెంటర్,ఉద్యోగ అవగాహన వర్క్‌షాప్‌లు,కంప్యూటర్, టెక్నికల్, ఇండస్ట్రీ-ఓరియెంటెడ్ ట్రైనింగులుఏర్పాటు చేయవలసిందిగా వినమ్రంగా కోరుతున్నాము.ఈ సెంటర్ స్థాపనతో యువతలో నైపుణ్యాలు పెరిగి, స్థానికంగా మరియు రాష్ట్ర/జాతీయ స్థాయిలో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఇది నర్సంపేట యువత భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుంది.గౌరవ ముఖ్యమంత్రి ఈ సమస్యలు నర్సంపేట ప్రజల దైనందిన జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తున్నాయి.మా పట్టణ%-%నియోజకవర్గ అభివృద్ధి కోసం పై ప్రజావినతులను మీ నాయకత్వంలో త్వరితగతిన అమలు చేస్తారని మా హృదయపూర్వక ఆశ.మీ చొరవతో నర్సంపేట పట్టణం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని సంపూర్ణ నమ్మకంతో%



## సాధారణ పరిశీలకులు, కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట, డి కుమార్ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీమతి బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల సమక్షంలో గురువారం నిర్వహించారు.




జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని వరంగల్, నర్సంపేట రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 317 గ్రామ పంచాయతీల సర్పంచ్, 2754 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు.ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, డీపీఓ కల్పన, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఇన్స్పైర్- వైజ్ఞానిక ప్రదర్శన- 2025.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 04:మెదక్ జిల్లా కేంద్రంలో గురువారం రోజున ప్రారంభమైంది. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా విద్యాశాఖ అధికారి రాజ్,శ్రీమతి విజయ మేడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాంబండ, మండలం శివంపేట విద్యార్థులు తయారు చేసినటువంటి సౌర విద్యుత్ రైలు( గ్రీన్ ఎనర్జీ), గృహాలలో గ్యాస్ లీకేజీని సెన్సార్ ద్వారా గుర్తించడం మరియు రైలు ప్రమాదాలు నివారించడంలో సెన్సార్లు ఉపయోగించడం వంటివి చేశారు. వీటిని కలెక్టర్ పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు, అదేవిధంగా ఉపాధ్యాయులు శ్రీ వేణుగోపాల్ రెడ్డి, శ్రీమతి శ్రీవాణి మరియు సదన్ కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు.



## రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట డి కుమార్ వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేయాలని గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే గా, నేను తెచ్చిన నిధులను ప్రస్తుత ఎమ్మెల్యే మీ ప్రభుత్వం రద్దు చేసింది. గత రెండు సంవత్సరాలుగా నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి నిలిచిపోయింది. రద్దు చేసిన అభివృద్ధి పనులను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ లేఖ విడుదల చేశారు బహిరంగ లేఖ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ



హయాంలో,శాసనసభ్యుడిగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి విద్య, వైద్యం, సాగు, త్రాగు గ్రామీణ రోడ్లు లాంటి మౌలిక సదుపాయాల కల్పనలో చిత్తశుద్ధితో పనిచేసి అభివృద్ధి చేయడం జరిగింది. మరింత అభివృద్ధి కొనసాగింపులో భాగంగా వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి నిధులు సిద్ధం ఉంచాను.గత రెండు సంవత్సరాలుగా నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి నిలిచిపోయింది. ప్రస్తుత ఎమ్మెల్యే నిర్లక్ష్యం,ప్రభుత్వ వైఖరి వలన అభివృద్ధి పనులు ముందుకుసాగడం లేదు. నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి చేయాలని నేను తెచ్చిన నిధులను మీ ప్రభుత్వం రద్దు చేసింది.ఆగిపోయిన అభివృద్ధి పనులను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.రద్దు చేసిన అభివృద్ధి పనుల వివరాలు..నర్సంపేట నియోజకవర్గంలోని 179 గ్రామ పంచాయితీలలో మరియు మున్సిపాలిటీలోని మహిళా సంఘాలకు శాశ్వత భవనాలకు నిధులు మంజూరు చేయడమైనది, ప్రస్తుత ఎమ్మెల్యే గారు వాటిని రద్దు చేశారు..నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కొరకు సరిపడా నిధులు మంజూరు చేయడమైనది ,నేడు ఆ నిధులను రద్దు చేశారు..నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలను కలుపుతూ గ్రామాలకు తండాలకు అనుసంధానంగా నూతన బీటీ రోడ్లను మంజూరు చేయడమైనది కొన్ని రోడ్లు మెటల్ నిర్మాణం కూడా పూర్తి చేసిన తర్వాత పై రోడ్లన్నింటిని రద్దు చేసినారు..నర్సంపేట నియోజకవర్గం లో వివిధ గ్రామాలలో మండల కేంద్రాలలో గల మసీదులు చర్చిలు దేవాలయాల మరమ్మతులకు మరియు నూతన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసాము.వాటిని కూడా రద్దు చేశారునియోజకవర్గంలోని అన్ని కులాల ఆత్మగౌరవ భవనాల మరియు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధుల మంజూరు ఇచ్చి, స్థలాలను కూడా గుర్తించడమైనది . 50 శాతం నిర్మాణాలు జరిగిన వాటిని నిలిపివేశారు.. వ్యవసాయ యాంత్రికరణ కోసం పైలెట్ ప్రాజెక్ట్ గా ఆధునిక యంత్రాలను వ్యవసాయ పనిముట్లను రైతులకు 50 శాతం సబ్సిడీ పైన తక్కువ ధరకు అందే విధంగా 75 కోట్ల తో నిధులు మంజూరు చేసాము .ఇందులో 15 కోట్లు ఖర్చు ఐనవి.దీని ద్వారా 25 వేల మంది రైతులు లబ్ది పొందనున్నారు. ఈ పథకాన్ని కూడా రద్దు చేశారు.. హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ మంజూరు చేయడమైనది. దీనికోసం నల్లబెల్లి మండలం కన్నారావుపేట గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 58 లో 54 ఎకరాల భూమి కేటాయించాము, దీనిలో ఎలాంటి పురోగతి లేదు..మున్సిపాలిటీ లో మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేయడం కోసం టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా 44 కోట్ల నిధులను నిలువ ఉంచాము రెండు సంవత్సరాలలో కేవలం 20 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు మిగిలిన నిధులను ఖర్చు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు...పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఐదు కోట్లతో ఆడిటోరియం సెంట్రల్ ఏసి నిర్మాణం 90% పనులు పూర్తి అయినవి 10 శాతం పనులను పెండింగ్లో పెట్టి రెండు సంవత్సరాలుగా ప్రారంభానికి నోచుకోవడం లేదు..) పట్టణ ప్రజల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టాము, ఇప్పుడు అది అర్ధాంతరంగా నిలిపివేశారు..మాదన్నపేట చెరువును మినీ ట్యాంక్ బాండ్ గా మార్చాలని ఎనిమిది కోట్ల నిధులు కేటాయిస్తే కేవలం మట్టి పనులను మాత్రమే చేసి బిల్లులను ఎత్తిన ప్రస్తుత ఎమ్మెల్యే గారు మిగతా పనులను అసంపూర్తిగా వదిలేసినాడు....నియోజకవర్గంలోని నెక్కొండ మండలంలో ఏరియా హాస్పిటల్ నిర్మించాలని గత ప్రభుత్వంలో నిర్ణయం జరిగింది. తక్షణమే నెక్కొండలో ఏరియా హాస్పిటల్ నిర్మించాలి గ్రామాలలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే సంకల్పంతో 59 పల్లె దావకానాలను ఇచ్చినం,అందులో 37 చోట్ల పూర్తికాగా,మరో 22 పల్లె దావకానాలను ఏర్పాటుకు కి అనుమతి ఇచ్చాము రెండు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నారు..గత నెలలో వచ్చిన మొంథా తుఫానుతో రైతులు సర్వం కోల్పోయారు అధికారులు చేపట్టిన సర్వేలో నష్టాన్ని తక్కువ చూపించి రైతులకు నష్టం చేశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఎకరాకు 25,000 ఇవ్వాలి.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ ,రైతు భరోసా పెంపు, రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారంటీలు 420 హామీలలో భాగంగా మహిళలకు వృద్ధులకు రైతులకు యువకులకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా కోరుతున్నాను..16) గోదావరి జలాలను పాకాల కి మళ్ళించి ప్రాజెక్టు పూర్తి చేసి గత ఐదు సంవత్సరాలుగా రెండో పంటకు నీళ్లు ఇచ్చాము. కాల్వల మరమ్మత్తులకై 160 కోట్లతో అన్ని రకాల అనుమతులతో డిపిఆర్ ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉంది వెంటనే మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు పైన తెలిపిన అన్ని రకాల సమస్యలపై ఉమ్మడిగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అభివృద్ధిని కొనసాగించాలని నర్సంపేట నియోజకవర్గం ప్రజల తరఫున కోరుతున్నాం.ఇట్లు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి (మాజీ శాసనసభ్యు లు) నర్సంపేట.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, క్లస్టర్ బాధ్యులు కడారి కుమార స్వామి పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం05 డిసెంబర్2025



# సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఈనెల 11వ తారీఖున జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులను ఆదరించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దుమ్ముగూడెం మండల ప్రజలను ఆ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య కోరారు. గురువారం సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో కారం పుల్లయ్య మాట్లాడుతూ సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తామని ఆయన అన్నారు. స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పార్టీ సిపిఎం పార్టీ అని ఆయన అన్నారు. నీతి, నిజాయితీ గల సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య,సరియం కోటేశ్వరావు, సర్పంచ్ అభ్యర్థులు సరియం రాజమ్మ, కల్లూరు దేవి, మీడియం జయ,తుర్రం నవీన్, కొమరం శాంతమ్మ, కొరసా లింగరాజు, బాడిస వెంకటేష్, కంగాల ప్రసాద్, సోడి సమ్మక్క, సోందే రమాదేవి, ఉబ్బా రాంబాబు, సోడి శ్రీను, గుడ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# తల్లాడ మండలం మల్లవరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కటికి కిరణ్ కుమార్

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం మల్లవరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కటికి కిరణ్ కుమార్ నామినేషన్ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కటికి. కిరణ్ కుమార్ గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కిరణ్ కుమార్ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ గారు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రి కృష్ణారావు, దీవెల కృష్ణయ్య, జక్కంపూడి కిషోర్, ఎర్రి నరసింహారావు, మేడి సీతారాములు, సామినేనిరామప్పారావు,సీతారామయ్య దుగ్గిదేవర,భూక్య అంజయ్య,కుప్పాల నరసింహారావు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నటువంటి విమర్శలని జనసేన పార్టీ తరఫున తీవ్రంగాఖండిస్తున్నాం



శివకోటి యాదవ్(ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట, డి కుమార్ ఇటీవల పవన్ కళ్యాణ్ "దిష్టి" అనే మాటలని వక్రీకరిస్తూ ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నటువంటి విమర్శలని జనసేన పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం(ప్రజల దృష్టిని మరల్చడానికే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక,తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై తీవ్ర రాద్ధాంతం చేస్తున్నారు.. - నియోజకవర్గ ఇన్చార్జ్ శివకోటి యాదవ్ఇటీవల జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రివర్యులు "శ్రీ పవన్ కళ్యాణ్" ఏదైతే కోనసీమ ప్రాంతంలో రైతుల ఉద్దేశించి ప్రసంగిస్తున్న సమయంలో తన నోటి నుంచి జాలు వారిన "దిష్టి" అనే పదాన్ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు వక్రీకరిస్తూ ఉద్దేశపూర్వకంగా పవన్ కళ్యాణ్ గారిపై తీవ్ర విమర్శలతో ముకుమ్మడి దాడి చేయడాన్ని జనసేన పార్టీ తరఫున ఖండిస్తున్నామని ఆ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ మేరుగు శివకోటి యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలను ప్రశ్నిస్తూ... అసలు పవన్ కళ్యాణ్ మాట్లాడిన వాక్యాలలో " కోనసీమ పచ్చదనం గురించి తెలంగాణ నాయకులు కూడా గొప్పగా మాట్లాడేవారు, కానీ ఎవరి దిష్టి తగిలిందో ఈరోజు కొబ్బరి చెట్లు మొండిగా మారాయి" అన్నారు. అంతేగాని ఈ వాక్యాలలో అసలు పవన్ కళ్యాణ్ ఎక్కడ తెలంగాణ ప్రాంతాన్ని గాని,తెలంగాణ ప్రజలను కానీ,కావాలని ఎవరిని గాని ఉద్దేశించి కక్షపూరితంగా దిగజారి మాట్లాడినారా? తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు తమ గుండెల మీద చేయి వేసుకొని చెప్పాలన్నారు. లేదంటే అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందన్నారు.అలాగే ఈ విషయం ప్రజలు లేవనెత్తిన అంశం కాదని,వివాదం కాదని,ప్రజల మధ్య చిచ్చు పెట్టే విషయం కూడా కాదని మరి కాంగ్రెస్ పార్టీ నేతలే ఎందుకు ఈ విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇలాగే పవన్ కళ్యాణ్ గారిపై అర్థంలేని మాట్లాడితే ఒకసారి ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ఎలా పతనం అయిందో తిరిగి ప్రత్యక్షంగా చూడాలని,వారు చేస్తున్న పాపాలు కదిపే రాజకీయం ఏదైతే ఉందో తప్పకుండా వారి రాజకీయ భవిష్యత్తుకి సమాధి కట్టబోతుందని ఈ సందర్భంగా జనసేన పార్టీ తరఫున హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు,గంగుల రంజిత్,షేక్ హుస్సేన్, బొబ్బ పృథ్వీరాజ్,కన్నం అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ జన సందోహం నడుమ దీవెల వెంకటేశ్వరావు నామినేషన్ దాఖలు.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని కొత్త వెంకటగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దీవెల వెంకటేశ్వరావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. గ్రామస్తులతో కూడిన ప్రజలు భారీగా హాజరు కావడంతోపాటు వివిధ పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో ఆయన నామినేషన్ వేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా, గ్రామాన్ని అభివృద్ధి చేసిన నేతగా ఆయనకు మంచి పేరుంది. ఆయన భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు జక్కంపూడి కిషోర్, వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, కొత్త వెంకటగిరి మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, సామినేని రామ అప్పారావు, సమక్షంలో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ

## అభివృద్ధి దిశగా భాజపా దృఢనిశ్చయం



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలో ఈరోజు నామినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరఫున పంచాయితీ అభ్యర్థిగా బి జె పి అధ్యక్షులు చల్లా నాగులు 7వ వార్డు సభ్యురాలిగాభాజపా తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ గౌడ్ సతీమణి శ్రీమతి పెరిక స్వర్ణలత తమ నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, మాజీ ఎంపీటీసీ చల్లా తిరుమలదేవి, జిల్లా నాయకులు ఆవుల వెంకట రామారావు, ఆర్వీఎస్ యాదవ్, రుద్ర గాని మాధవ్, గాదె కృష్ణారావు తదితరులు హాజరయ్యారు.తల్లాడ మేజర్ అభివృద్ధికి భాజపానే ప్రత్యామ్నాయం" ఈ నేతలు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మేజర్ పంచాయితీలో ఎన్నో సమస్యలు పేరుకుపోయాయని,ప్రజలు ఎదురవుతున్న నీరు, రోడ్లు, కాలువ, వెలుగుల వంటి ప్రాథమిక సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని,భాజపా అభ్యర్థులను గెలిపిస్తే తల్లాడ మేజర్ పంచాయితీని అభివృద్ధి మార్గంలో దూసుకెళ్లామని హామీ ఇచ్చారు.ప్రజా విజయం %-% భాజపా గెలుపు"భాజపా నాయకులు హామీ ఇస్తూ తల్లాడ మేజర్ను జిల్లాలోనే ఆదర్శవంతమైన పంచాయితీగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నాము,"ప్రతి ఇంటి సమస్య మా సమస్యే ప్రజల ఆశలను నెరవేర్చేందుకు కుంటిత దీక్షతో పనిచేస్తాము,"అని ప్రజలను కోరారుభాజపా అభ్యర్థి చల్లా నాగులు మరియు శ్రీమతి పెరిక స్వర్ణలత గారిని విజయం దిశగా నడిపించి,తల్లాడ మేజర్ గ్రామపంచాయితీ అభివృద్ధికి మీ విలువైన ఓటుతో తోడ్పడండి.మీ ఓటు %-% మీ అభివృద్ధి. మీ నిర్ణయం %-% మీ భవిష్యత్తు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లా నాగులు, మండల ప్రధాన కార్యదర్శులు రాయల్ రమేష్,పెరిక కిరణ్ గౌడ్, తమ్మిశెట్టి కృష్ణ, చల్లా నరేష్, బాబురావు, యడ్లపల్లి శ్రీనివాసరావు, వేము అశోక్, చల్లా రాము తదితరులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు బి ఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా......నడింపల్లి శ్రీనివాస్( శ్రీను స్వామి)





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్: 04నల్గొండ జిల్లా చెరువుగట్టు బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నడింపల్లి శ్రీనివాస్ (శ్రీను స్వామి) ప్రచారంలో భాగంగా చెరువుగట్టు గ్రామంలో మహిళలు యువకులు పార్టీ నాయకులు పార్టీ పెద్దలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొనడం జరిగింది గ్రామ ప్రజలు వారి గెలుపుని ఆకాంక్షిస్తూ ఉన్నారని పార్టీ పెద్దలు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మాజీ సర్పంచ్ మల్లే రమణ బాలకృష్ణ పార్టీ నాయకులు అన్నారు గ్రామాభివృద్ధికి తోడ్పడతానని దినదినం అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పడం జరిగింది



# హాలియా మున్సిపాలిటీ లో మహానేత శ్రీ కొనిజేటి రోశయ్య వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: డిసెంబర్:04రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మరియు తమిళనాడు %ం% కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ మహానేత శ్రీ కొనిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి నేతృత్వంలో హాలియా మున్సిపాలిటీకి చెందిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది,మెప్మ సిబ్బంది, సానిటేషన్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో శ్రీ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,"శ్రీ రోశయ్య ప్రజా జీవితంలో నిష్ఠ, నిజాయితీ, పరిపాలనా అనుభవానికి నిలువెత్తు నిదర్శనం. ఆయన సేవా భావం ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఆదర్శప్రాయం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆయన జీవితం, ప్రజా సేవలో ఆయన చేసిన ప్రముఖ సేవలను సిబ్బందికి వివరించారు.



# మంజుల వర్ధంతి సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో స్వీట్ల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో భవాని యూత్ ఆధ్వర్యంలో పాలకూర్ల మంజుల 13 వ వర్ధంతి సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు బ్రెడ్లు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భవాని యూత్ గౌరవ సలహాదారులు, బిజెపి మాజీ మున్సిపల్ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ భవాని యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వరగంటి రాజేందర్ గౌడ్, అధ్యక్షులు వరగంటి మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు మరుపాక శ్రీశైలం గౌడ్, చింతల తిరుమల్, కోక వినోద్, అంగన్వాడి టీచర్ కాసాని అయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తల్లాడ బిఆర్ యస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ గా నామినేషన్ వేసిన పెరిక నాగేశ్వరావు(చిన్నబ్బాయి) స్వామి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ పట్టణానికి చెందిన పెరిక. నాగేశ్వరావు ( చిన్నబ్బాయి)తల్లాడ సర్పంచ్ గా బి ఆర్ యస్ పార్టీ తరుపున గురువారం నామినేషన్ వేశారు.నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందించడం జరిగింది.బి ఆర్ యస్ పార్టీ కి మద్దతు తెలిపిన టీడీపీ, సిపిఎం పార్టీ లు, మిత్రపక్షలతో కలిసి ర్యాలీగా నడుచుకుంటూ వచ్చి నామినేషన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం. వీరమోహన్ రెడ్డి,టీడీపీ మండల అధ్యక్షులు సరికొండ. శ్రీనివాసరాజు,సిపిఎం పార్టీ నాయకులు గుంటుపల్లి. వెంకటయ్య,మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షులు మొక్క క్రిష్ణార్జున్, బి ఆర్ యస్ పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్,నాయకులు దగ్గుల. శ్రీనివాస రెడ్డి. గుండ్ల. నాగయ్య,గుండ్ల.వెంకటి, దగ్గుల. రాజశేఖర్ రెడ్డి,కొమ్మినేని. సత్యనారాయణ, బొడ్డు. మల్లయ్య,అనుమోలు. క్రిష్ణ,మొక్క సత్యనారాయణ, వేమిరెడ్డి. నాగిరెడ్డి,కర్నాటి. లక్ష్మారెడ్డి,కిషోర్ రెడ్డి, ముక్కర. దొనేష్, సరికొండ. కస్తూరి రాజు,సంఘసాని. శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# దంతాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దుర్గంభవాని శివకుమార్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 4 :మెదక్ జిల్లా. శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామంలో నామినేషన్ కి వెళ్లే క్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి నామినేషన్ వెయ్యడానికి బయలుదేరారు. ఈ క్రమంలో నూతన సర్పంచ్ అభ్యర్థి దుర్గం భవాని శివకుమార్,మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్,మాజీ ఉప సర్పంచ్ నాగేశ్వర్రావు మరియు నూతన వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా



4వ వార్డు అభివృద్దే నాలక్ష్యం కీసరి మల్లారెడ్డి 4వ వార్డు అభ్యర్థి వలిగొండ డిసెంబర్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోనిసంగె%శీ% గ్రామానికి చెందినబిఆర్ఎస్ పార్టీ 4వ వార్డు అభ్యర్థి కీసరి మల్లారెడ్డి గురువారం ఇంటింట ప్రచారం తిరుగుతూ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే 4వ వార్డును అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని. అన్నారు 4వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్నదని ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి వలిగొండ మండలంలోని సంగె%శీ% గ్రామ 4వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు 4వ వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా మీకు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజాసేవ కోసం మీ కోసం పని చేస్తానని ఆయన అన్నారు



# భారతరాజ్యాంగఅమలులోపాలకుల వైఫల్యాన్ని ఎండ కట్టండి, ... ఏపూరి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తమరు భారతదేశం లో ఉన్నటువంటి పౌరులందరికీ రాజ్యాంగబద్ధమైన చట్టబద్ధమైన గౌరవంతో జీవించగలిగే హక్కులు అవకాశాలు కల్పించారు, కానీ నేటి భారతదేశ పాలకులు వాటిని నిజాయితీగా, చిత్తశుద్ధిగా అమలు చేయడంలో వైఫల్యం చెందారు ,అందుకే దేశవ్యాప్తంగా ఆకలి చావులు నిరుద్యోగం అమాయకుల లాకప్ హత్యలు అనేక రకాలైనటువంటి రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతూ మనిషి జీవించే హక్కు ను తెలంగాణ రాష్ట్ర%శీ% సూర్యాపేట జిల్లా కోదాడ పట్నంలో కాలరాస్తున్నారు. కోదాడ పట్టణంలో ఒక మాదిగ యువకుడ్ని తప్పుడు కేసు నమోదు చేసి ఎలాంటి అసలు కేసే లేకుండా ఐదు రోజులు చిత్ర హింసలు పెట్టినారు ప్రాథమిక విచారణ లేకుండా లాక్ అప్ లో బంధించి చిత్రహింసలకు గురిచేసి చివరికి హత్య చేసిన దౌర్భాగ్యమైన పరిస్థితి నేడు కొనసాగుతుంది,,అందుకే రాబోవు కాలంలో పాలకులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం కోసం ఉద్యమం చేయాల్సిన అవసరం ఉన్నది రాజ్యాంగ ఉల్లంఘనకు చట్ట ఉల్లంఘనకు వ్యక్తిగత స్వేచ్ఛ ఉల్లంఘనకు పాల్పడిన కోదాడ లాకప్ డెత్ కు కారణమైన సురేష్ రెడ్డి ఎస్సైని. ప్రతాప్ లింగం రూలర్ సీఏ గార్లను వెంటనే శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది. లేకపోతే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా భారత రాజ్యాంగ రక్షణ కోసం మరో ఉద్యమాన్ని నిర్మాణం చేయవలసి ఉంటుందని తెలియజేస్తున్నాం.. కర్ల రాజేష్ లాక్ అప్ డెత్ ను నిరసిస్తూ డిసెంబర్ 10న చలో కోదాడకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి మాదిగలు దళితులు ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ ప్రజలు ప్రజాస్వామిక వాదులు రాజకీయ పార్టీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కర్ల రాజేష్ హత్యకు కారణమైన సి ఏ ఎస్ ఐలను ఉద్యోగాల నుంచి తొలగించాలని ఈరోజు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మోతె మండలం కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మీరు రాసిన రాజ్యాగాన్ని అమలపర్చని రాజ్యాంగ వ్యతిరేక శక్తులకు ఆత్మ పరిశీలన కలిగించాలని వారికి మానవత విలువలు నేర్పాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ములకలపల్లి రవి మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బైరపంగు విజయ్ కుమార్ మాదిగ ఎంఎస్పి బొర్రా సునీల్ మాదిగ చెరుకు కిరణ్ కత్తుల రవి మాదిగ కిన్నెర రమేష్ మాదిగ దోసపాటి ఏసు మాదిగ దోస్పాటి ఎల్లయ్య మాదిగ పల్లెల లక్ష్మణ్ మాదిగ ఇరుగు శ్రీకాంత్ మాదిగ గురజాల వెంకన్న గంట సైదులు విహెచ్పిఎస్ నాయకులు జంజీరాల సుధాకర్ కాంపాటి సురేష్ గజ్జి బన్నీ జనక వెంకటేష్ ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సుబ్రహ్మణ్య స్వామి రచించిన శ్రీ ధర్మశాస్తా తంత్రం పుస్తకావిష్కరణ



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 04 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ సూరారం కాలని సంతోష్ నగర్ లోని నిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతి పీఠంలో గురువారం దత్త జయంతి పురస్కరించుకొని గురుదేవులు కీర్తి శేషులు స్వామి మధుసూదన సరస్వతి వారి అనుగ్రహ ఆశీస్సులతో సుబ్రహ్మణ్యం స్వామిచే నూతనంగా రచించబడిన ధర్మశాస్తా తంత్రం పుస్తకాన్ని రచయిత మాతృమూర్తి భాగ్యలక్ష్మి చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి మాలదారులకు, గురు స్వాములకు చాలావరకు అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర తెలియకపోవడం వాస్తవమని, సినిమాలలో చూపించిన కథలనే వాస్తవాలుగా భక్తులు పరిగణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలో సుబ్రహ్మణ్య స్వామి ఎన్నో సంవత్సరాలు అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర పై పరిశోధనలు జరిపి ఎంతో సమాచారాన్ని సేకరించి శ్రీ ధర్మశాస్త్ర తంత్రం పేరుతో పుస్తకరూపంలో అయ్యప్ప స్వామి జన్మ రహస్యాన్ని భక్తులకు అందజేయడం మహదానందమని పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని ప్రతి సన్నిధానంలో అయ్యప్ప స్వామి భక్తుడు మాల ధారణ సమయంలో తప్పక పారాయణం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షులు చక్రధారి శ్రీరామ శర్మ, గడ్డం రాంబాబులు మాట్లాడుతూ.... అందరికీ సరస్వతి కటాక్షం ఉండదని అది కేవలం కొందరికి మాత్రమే ఉంటుందని అది సుబ్రహ్మణ్యస్వామికి పుష్కలంగా ఉందని అందుకే ఆ మాత కృపతో అద్భుతమైనటువంటి రచనలు వారి నుండి సమాజానికి అందుతున్నాయని అన్నారు.పుస్తక రచయిత సుబ్రహ్మణ్య స్వామి మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర సేకరించడానికి తానెంతో కాలం కృషి చేశానని, కేరళలో పలు ప్రాంతాలు పర్యటించి సమాచారం సేకరించినట్టు తెలిపారు, ఆ కృషి ఫలితమే ఈనాడు పుస్తకావిష్కరణ జరిగిందని అన్నారు. భవిష్యత్తులో అయ్యప్ప స్వామికి సంబంధించిన మరింత సమాచారాన్ని భక్తులకు చేరవేసే ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మహాపడిపూజను నిర్వహించారు. ఇందులో సాంభశివరావు గురుస్వామి ఆధ్వర్యంలో జ్యోతి స్వరూప భజనమండలి వారు ఆలపించిన భక్తిగీతాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన బిక్షలో అయ్యప్ప స్వాములు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శంకర్, గణేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉపేందర్ , ప్రభాకర్, చంద్రశేఖర్, గడ్డం గోవర్ధన్, కుటుంబ సభ్యులు భాగ్యలక్ష్మి, నర్సింహమూర్తి, సూర్యకళ, సూర్య సుందరి, సాయిపుష్పల, విశ్వశ్రీ నాగేంద్రశర్మ, వెంకటరమణ, కుమార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అద్దాల మందిరం వద్ద దత్త జయంతిలో రామకోటి రామరాజు



గజ్వేల్ డిసెంబర్ 04 ( ప్రజా గొంతుక )గురువారం దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా నాడు గజ్వేల్ లోని అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దత్త అని పిలిచిన, పలికిన వెంటనే సంతుష్టి చెంది అనుగ్రహించే స్వామి దత్తాత్రేయ స్వామి అన్నారు.శాశ్వతమైనది భగన్నామ స్మరణ ఒక్కటే అన్నారు. ప్రతి రోజు రామనామాన్ని లిఖించి తరించాలన్నారు.



# రాష్ట్ర స్థాయి డాన్స్ కాంపిటీషన్ లో పాల్గొన్న ఆరిగూడెం విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ :(చౌటుప్పల్)గోదావరి ఆడిటోరియం స్వర్ణ హైదరాబాద్ నందు జరిగినరాష్ట్ర స్థాయి ఫోక్ డాన్స్ కాంపిటీషన్స్ లో పాల్గొనిన జెడ్పిహెచ్ఎస్- ఆరెగూడెం విద్యార్థినులు అయిన., ఎస్ అక్షిత,టీ అక్షయ శ్రీ ఎం అక్షయ శ్రీ ఎం మనస్విని ఎస్ జెస్సీ కేకిరణ్మయి మొదలగు వారు.,రాష్ట్ర స్థాయి లో, ప్రథమ బహుమతిపొంది సాధించి,,అతి త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించడం జరిగింది.అభినందన లు ఈ సందర్భంగా., విద్యార్థినులను %ఓ% ఇంఛార్జి ఉపాధ్యాయిని అయిన శ్రీమతి కే శ్వేత., ఎస్ ఏ-ఇంగ్లీష్ ని పాఠశాలప్రధానోపాధ్యాయులు కే వేణు గోపాల్ అభినందనలు తెలియజేస్తూ., జాతీయ స్థాయిలో కూడా ప్రథమ బహుమతి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# బ్రాహ్మణగూడ కాంగ్రెస్ సర్పంచిఅభ్యర్థిగా మల్లగౌని సంధ్యా వెంకటేష్ గౌడ్.

హత్నూర. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 4: మెదక్ జిల్లా. హత్నూర మండలం, బ్రాహ్మణగూడ గ్రామానికి చెందిన మల్లగౌని సంధ్య వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు. గ్రామంలోని యువకులు, పెద్దలు సర్పంచిగా అవకాశం కల్పిస్తే, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి, బీసీ బిడ్డగా సర్పంచ్ బరిలో ఉంటున్నాను కావున గ్రామ ప్రజలు పెద్ద మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటున్నారు.

# విజేత యూత్ నూతన కార్యవర్గ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో విజేత యూత్ స్పోర్ట్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకోన్నారు.ఈ ఎన్నికలో అధ్యక్షులుగా మామిడాల నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఏనుగు రాజారెడ్డి, కార్యదర్శిగా చిట్టేటి ప్రతాప్ రెడ్డి, కోశాధికారిగా చిట్టేటి రఘునందన్ రెడ్డిలను, కార్యవర్గ సభ్యులుగా ఎల్లాల నాగరాజు,గుండోజి నరేష్, వెంకట్ రెడ్డి రంజిత్, సంకోజి శేఖర్ బాలసాని సంతోష్ లను, ముఖ్య సలహాదారులుగా మంగళారపు ఆనంద్, ఎలేటి శ్రీనివాస్ రెడ్డి,గుర్రం మహేందర్, కోమటిరెడ్డి కృష్ణారెడ్డిలను ఎన్నుకున్నారు.అధ్యక్షులు నాగరాజ్ మాట్లాడుతూ... సభ్యుల సమన్వయముతో యూత్ అభివృద్ధి చేస్తానని అన్నారు. నూతన కార్యవర్గానికి యూత్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం05 డిసెంబర్2025

## చిన్న కొర్పోల్ గ్రామంలో మహిళా సర్పంచ్ ఏకగ్రీవం





ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కొర్పోల్ గ్రామంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి సిపిఎం యూత్ సంఘాలు మహిళా సంఘాలు ప్రజల అభిప్రాయమేరకు గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా తీర్మానం చేసి ఎస్టి మహిళ సర్పంచ్ రిజర్వేషన్ రావడంతో అందరూ కలిసి బానోతు అనిత బద్రు నాయక్ ను కాంగ్రెస్ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచి అభ్యర్థి బానోత్ అనితను గ్రామ మహిళల సంఘ సభ్యులు శాలువాతో సత్కరించారు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు గ్రామ యువకులు మహిళా సంఘాలు ప్రజలు అభివృద్ధి కొరకు మాకు ఎలక్షన్ లేకుండా మా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వానికి ఎమ్మెల్యేకు మా సమస్యలు తెలియజేయడానికి ఏకగ్రీవ తీర్మానం చేశామని తెలిపారు సూరిపల్లి నుండిచిన్న కొర్పోల్ 5 కిలోమీటర్లు 90 శాతం గుంతల తో రోడ్డు అద్వానంగా తయారైందని పోయిన సంవత్సరం ఈ సంవత్సరం భారీ వర్షాల కారణంగా నాలుగు ప్రాంతాలలో రోడ్డు సగం తెగిపోయి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు ఇరువైపులా తుమ్మకంప కమ్ముకు వచ్చి ఇరుకు రోడ్డు కావడంతో వచ్చి పోయే వాహనదారులు పలుసార్లు ప్రమాదాలు జరిగి తీవ్ర గాయాల పాలయ్యారని తక్షణమే రోడ్డు పనులు చేపట్టలని కోరారుచిన్నకొర్పోల్ నుండి పెద్ద కుర్పోల్ మధ్యలో వట్టి వాగు కారణంగా రాకపోకలకు రెండు గ్రామాల ప్రజలు 10 తండాల ప్రజలు ప్రయాణికులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గత 30 సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గత టిఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాలు వేశారని కానీ నిర్మాణ పనులు ఆగిపోయాయని తక్షణమే వట్టివాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టాలని కోరారు చుట్టుపక్కల అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటే మా గ్రామం పూర్తిగా వెనుకబాటుకు గురైందని ఇప్పటికైనా అధికార పార్టీ ప్రతిపక్షాలు కలిసి బ్రిడ్జి నిర్మాణం కొరకు ఎమ్మెల్యే గారిని ఒప్పించి తక్షణమే బ్రిడ్జి నిర్మాణా పనులు జరిగేలా చూడాలని కోరారు చిన్న కొర్పోల్ నుండి నాగారం పోవడానికి రోడ్డు లేదని గత టిఆర్ఎస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి శిలాఫలకం వేశారని అది కూడా ఎమ్మెల్యే గారి దృష్టికి అధికార పార్టీ నాయకులు తీసుకుపోయి రోడ్డును పరిశీలించి పనులు మొదలు పెట్టాలని కోరారు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని తక్షణమే డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని కోరారు గ్రామంలో సెల్ టవర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు రేషన్ ఇచ్చే సమయంలో నెట్టు సరిగా రాకపోవడంతో చాలా సమయం పడుతుందని పంపిణీ విషయంలో ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఇక్కడ టవర్ ఏర్పాటు చేయాలని కోరారు అదేవిధంగా గ్రామానికి సిసి రోడ్లు పనులు చేపట్టాలని కోరారు ఆర్టీసీ బస్సులు గ్రామానికి కాకపోవడంతో విద్యార్థులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీసీ బస్సు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు ఇప్పటికైనా చిన్న కొర్పోల్ గ్రామ ఐక్యతను దృష్టిలో పెట్టుకొని గ్రామ పాలకపక్షం ప్రతిపక్ష నాయకులు మన గ్రామంలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే మాధవ రెడ్డి దృష్టికి తీసుకుపోయి మన గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని వారికి చెప్పి అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు మహిళలు యూత్ సంఘాలు కోరుతున్నారు

## సీఎం పర్యటన సందర్భంగా వాహనాల దారి మళ్లింపు

## నర్సంపేట పోలీస్ వారి విజ్ఞప్తి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట టౌన్, డి కుమార్ నర్సంపేట పట్టణం లో శుక్రవారం ముఖ్యమంత్రి కార్యక్రమం ఉన్నందున నర్సంపేట నుండి కొత్తగూడ వైపు వేళ్ళు వాహనాలు నర్సంపేట - ఖానాపూర్ - పెద్దమ్మగడ్డ మీదుగా కొత్తగూడ వైపు వెళ్లాల్సిందిగా సూచించడం జరిగింది.చెన్నారావుపేట మరియు నెక్కొండ రోడ్ లో నుండి మీటింగ్ కి వచ్చు వాహనాలు నెక్కొండ సెంటర్ - ద్వారకపేట రోడ్ - మహబూబాద్ రోడ్ - పాకాల సెంటర్ నుండి మీటింగ్ ప్లేస్ కి వెళ్లాల్సిందిగా సూచించడం జరిగింది.వరంగల్ రోడ్ నుండి వచ్చు వాహనాలు నెక్కొండ సెంటర్ - అంబేద్కర్ సెంటర్ - పాకాల సెంటర్ నుండి మీటింగ్ ప్లేస్ కి వెళ్లాల్సిందిగా సూచించారు



## భక్తులకు అన్నదాన కార్యక్రమం

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున మొక్కుబడి ఉన్న దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అని భావించి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవ స్థానం ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్న దాతల నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. నేడు అన్నదాతలు గద్వాలజిల్లావాసులుకళ్యాణంసోమన్న,కళ్యాణంరాజశేఖర్,కళ్యాణంశేఖర్,కళ్యాణం వెంకటేష్, స్వామి వారికి ఇచ్చి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి అర్చకులు కృష్ణయ్య,పాండురంగ స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్వర్యంలో దంతూరి సత్తయ్య కి ఘన సన్మానం



- సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా బాధతలు స్వికరణ- ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష హాజరుభువనగిరి డిసెంబర్ 4 ప్రజా గొంతుక ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లాలోనిరామన్నపేట మండలఅదనపు కోర్టు కిసెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా ఎంపికై బాధ్యతలు చేపట్టిన దంతూరి సత్తయ్య కి రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ.మస్జిద్ అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. అనంతరం వారూ మాట్లాడుతూ జ్యుడిషియల్ వ్యవస్థలో నిబద్దతతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ అవకాశాలు ఉంటాయని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మాతో పాటు కలసి పని చేసిన ఉన్నత హెూదాలో వెల్లినందున సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ యాపాల కృష్ణ రెడ్డి, కంపాటి యాదగిరి, జినుకల ప్రభాకర్, కేమా రామదాసు, ఉయ్యాల హనుమంతు గౌడ్, బర్ల దేవిడ్, నకిరేకంటి మోగులయ్య, యాదాసు యాదయ్య, దినేష్ కుమార్, మామిడి వెంకట్ రెడ్డి, నోముల స్వామి, ఏళ్ల శ్రీశైలం, కూనురూ శ్రీనివాస్, ఎండీ.అజిజోద్దిన్, మహిళ న్యాయవాది రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.




## మల్దకల్ మండల విద్యాధికారి జి. సురేష్

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలను ప్రార్థనా సమయం లోసందర్శించినఅనంతరంఉపాధ్యాయుల బోధనను మరియు విద్యార్థుల అభ్యస నా సామర్థ్యములను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది తదనంత రము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్వారం ను సందర్శించి మధ్యాహ్న భోజనమును పరిశీలించి విద్యార్థులకు శుభ్రమైన మరియు కూడిన మెనూ ప్రకారం మంచి ఆహారాన్ని అందిం చాలని లేనిచో వంట వారిపై కఠిన చర్య లు తీసుకోవడం జరుగుతుందని మండల విద్యాధికారి అన్నారు.

## నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొమ్మని రామ్ గౌడ్





ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ( మితపక్షాలు ) బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బొమ్మని రామ్ గౌడ్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,బ్ అంకిరెడ్డిగూడెం ఎన్నికల ఇన్చార్జిలు దేపరాజు ముదిరాజు, రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్,నల్ల నరసింహ,వర్కాల రవి, ముద్దం రాజేష్, దొనకొండ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి బరిలో బీసీ సంక్షేమ సంఘం మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట, డి కుమార్ వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ నామినేషన్ వేయడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా మాట తప్పి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్న క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టి బీసీ రిజర్వ్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించుకుని బీసీ వాదాన్ని వినిపించాలని అన్నారు. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని కావున వారిని గెలిపించుకునే బాధ్యత బీసీ కులాలుగా మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట గ్రామ అధ్యక్షుడు తాళ్ళపెల్లి నర్సయ్య, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్, చెన్నారావుపేట బీసీ సంఘం నాయకులు బీసీ చాపర్తి రాజు, చిన్నపెల్లి బిక్షపతి, మర్రి రమేష్, మారపాక రమేష్ ముదిరాజ్, మద్దెల కొమురయ్య యాదవ్, రాయరాకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ...జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:04 కోల్ముంతల్ పహాడ్ తండా నామినేషన్ కేంద్రంలో పరిస్థితులను సమీక్షించిన ఎస్పీ..ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు..6నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన కఠినంగా అమలు చేయాలని ఆదేశాలు..అనుమతి లేకుండా ఎవ్వరినీ నామినేషన్ కేంద్రంలోకి పంపవద్దని స్పష్టమైన హెచ్చరిక...నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరుగేలా అన్ని ఏర్పాట్లు...ఎన్నికల ప్రక్రియను భంగపరిచే ప్రయత్నం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరిక..ఎస్పీతో పాటు డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బిసిఐ రాము, సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ తదితర అధికారులు.. ఉన్నారు




## పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం వీరాపురం గ్రామంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.గురువారం మొదటి విడత ఎన్నికలు జరిగే గద్వాల మండలం వీరాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో కూడా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తుండడంతో ఓటర్లకు తగిన ఏర్పాట్లు చేయాలని ఎన్నికలఅధికారులనుఆదేశించారు. గ్రామపంచాయతీలో ఉన్న మొత్తం ఓటర్ల సంఖ్య, ఇతర వివరాలను అడిగారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు, ఇతర సిబ్బందికి అవసరమైన ఫర్నిచర్ సిద్ధం చేయాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చే దివ్యాంగులు, వృద్ధులకు రాంపులు లేనిచోట వీల్ చైర్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగంకు తగిన ఆదేశాలు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో గద్వాల ఎంపీడీవో శైలజ, పంచాయతీ కార్యదర్శి రోజా రాణి, తదితరులున్నారు.

# కవిత శీర్షిక

ఓటు- నీ గొంతుక

ఓటు అమ్ముకోడానికి
నీ ఇంటిలోని సొంత ఆస్తి కాదు
అది ఈ దేశమిచ్చిన ఆత్మగౌరవం!!

ఓటు హక్కు రాత్రికి రాత్రే వచ్చి
మన ఇంటిముందర వాలిపోలేదు
ఎన్నో సమరాలు
మరెన్నో పోరాటాల ఫలితం ఈ ఓటు హక్కు!!

ఓటును తాయిలాలకు అమ్ముకున్నోడు
ఈ దేశంలో తలారికంటే హీనం
పసిపిల్లాడికంటే అమాయకం!!

ఓటుకు నోటు తీసుకున్నవాడు
పాలకులను ప్రభుత్వాలను
ప్రశ్నించే హక్కు కోల్పోతాడు!!

ఓటు ఒకనాడు బలిసినోళ్ల హక్కు
భూస్వాముల ఆస్తి
పెత్తందారుల సొంతం!!

ఇప్పుడు ఓటు
మనందరి హక్కు
ప్రజలందరి స్వేచ్ఛ!!

ఓటు ఈ దేశమిచ్చిన వారసత్వ సంపద!!

ఓటు నిన్ను ఆత్మగౌరవంగా నిలబెట్టే నిట్టెడ!!

ఓటు కేవలం నీ వేలికంటిన సిరా గుర్తు కాదు
ఈ దేశ ప్రధాన మంత్రి పదవి!!

ఓటు అసెంబ్లీలో అధ్యక్ష అనే పలికే
నినాదం!!

ఓటు
పార్లమెంటులో నీ గొంతుక!!

-మీ.. అవని శ్రీ అధ్యాపకులు

-9985419424

## మహా..ప్రభో వరిగడ్డి ట్రాక్టర్లకు ముందస్తు జాగ్రత్తలు



- ఇతర వాహనదారులు అంటున్నారు జోగులాంబ గద్వాల జిల్లా నేడు గద్వాల టు అయిజ రూట్ లో పోతున్న వరిగడ్డి ట్రాక్టర్లు.. రోజు రోజుకు విపరీతంగా వరిగడ్డి వేసుకొని వస్తున్నాయి. అలాగే ఇతర వాహనాలకు సైడులకు అంత రాయం కలుగుతుందని వాహనదారులు అంటున్నారు. ట్రాక్టర్ యజమానులు, వరిగడ్డి వేసుకొచ్చే యజమానులు, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వాహనదారులు కోరారు.



## బికేఆర్ ఫౌండేషన్ సేవలకు కు విశేష ప్రజాదరణ

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 04 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ గణేష్ నగర్ శ్లోక స్కూల్ లో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 9వ ఉచిత వైద్య శిబిరం.... గణేష్ నగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి కి అభినందనలు తెలియజేసిన కాలనీ ప్రజలు , శ్లోక స్కూల్ యాజమాన్యం ...ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... బికేఆర్ ఫౌండేషన్కు ప్రజల నుండి ఇంత మంచి స్పందన రావడం వారు చూపిస్తున్న ఆదరణ అభిమానులకు రుణపడి ఉంటానని అన్నారు.ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ఉంటున్న కాలనీలలో మరింత ఉచిత వైద్య సేవలు అందించడానికి మా బికేఆర్ ఫౌండేషన్ సిద్ధంగా ఉందన్నారు.చదువుకునే విద్యార్థి విద్యార్థులకు విద్య తో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదు యాదవ్ 129 డివిజన్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్, రచ్చ నాయక్ గణేష్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ డి ఎఫ్ సి లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రతకు భరోసా

జోనల్ బిజినెస్ హెడ్ రమేష్ లంక (ప్రజా గొంతుక న్యూస్,(డిసెంబర్ 03)సూర్యాపేట: హెచ్ డి ఎఫ్ సి లైఫ్ ఇన్సూరెన్స్ ప్రజల ఆర్థిక భద్రతకు భరోసా కల్పిస్తుందని హెచ్ డి ఎఫ్ సి లైఫ్ ఇన్సూరెన్స్ జోనల్ బిజినెస్ హెడ్ రమేష్ లంక, వరంగల్ రీజినల్ హెడ్ ఎం, రాంబాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు యాక్సిస్ బ్యాంక్ బిల్డింగ్ పైన నూతనంగా ఏర్పాటుచేసిన హెచ్ డి ఎఫ్ సీ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బ్రాంచ్ కార్యాలయాన్ని గురువారం వారు ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 70 బ్రాంచ్ లను ఏర్పాటుచేశామని, తెలంగాణ రాష్ట్రంలో 36వ బ్రాంచ్ ని సూర్యాపేటలో ఏర్పాటు చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలకు ఉజ్వల భవిష్యత్తును కల్పించి భీమాతో ధీమాగా ఉండేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 2047 వరకు దేశవ్యాప్తంగా సామాజిక సాధికారత, జీవన ప్రమాణ మెరుగుదల లక్ష్యంగా వికసిత్ భారత్ గా ఉండేందుకు ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని తెలిపారు. లైఫ్ ఇన్సూరెన్స్ తో ఆర్థిక స్థిరత్వం, రుణ చెల్లింపులు, ఆర్థిక లక్ష్యాలు, పిల్లల విద్య, రోజువారి ఖర్చులు, కుటుంబం ఆర్థికంగా సురక్షితంగా ఉండేలా దోహదం చేస్తుందని తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త అప్పం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ తప్పనిసరని ప్రతి ఒక్కరూ హెచ్ డి ఎఫ్ సి లైఫ్ ఇన్సూరెన్స్ ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి ప్రాంతీయ హెడ్ కె.జయప్రకాష్, సీనియర్ బ్రాంచ్ హెడ్ కొప్పుల రవి, ఏజెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తా

సర్పంచ్ అభ్యర్థి దేశముఖ్ చంద్ర భూపాలరావు.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడూ గ్రామానికి అండగా ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దేశముఖ్ చంద్ర భూపాలరావు అన్నారు.గురువారం నాడు మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి సర్పంచ్,4 వార్డు మెంబర్లకు నామినేషన్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో గ్రామ సర్పంచిగా ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గంలోనే మన గ్రామ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. గ్రామానికి సేవ చెయ్యడంతే ప్రథమ లక్ష్యంగా పెట్టుకొని మీ ఇంటి పెద్ద కొడుకుగా నన్ను ఆశీర్వదించి ఓటేయండి.మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీ రామ రక్ష అన్నారు.తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశల వారీగా పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ కట్టుబడి పార్టీలకు అతీతంగా తాను పని చేస్తానని పేర్కొన్నారు.ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వారిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్. వెంకట్,గ్రామ అధ్యక్షులు పార్వార్దీన్,ఉప అధ్యక్షులు వేముల రాములు,యూత్ అధ్యక్షులు ఉప్పు సోమలింగం, జిల్లెల చంద్రయ్య,గుండా బాలకృష్ణ,కృష్ణయ్య,వెంకటేష్,పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### చేనేత కార్మికురాలి మృతికి సంతాపం తెలిపిన టీపీసీసీ

## చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):కొత్తవాడ ప్రాంతానికి చెందిన ఆడెపు రమ వయస్సు: 44 సంవత్సరాలు గత కొంత కాలంగా ఊపిరి తిత్తుల సమస్యతో బాధపడుతూ నిన్న రాత్రి 11.56 ని.లకు చికిత్స పొందుతూ హైదరాబాద్ యశోద హాస్పిటల్ మరణించడం జరిగింది.మృతురాలికి ఒక కూతురు 24 కుమారుడు 22 సం.రాలు ఉన్నారు.విషయం తెలియగానే ఇంటికి వెళ్లి మృతురాలికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన చిప్ప వెంకటేశ్వర్లు.ఉప్పుమల్లయ్య తోట చేనేత సహకార సంఘం లో సభ్యురాలిగా ఉండి ప్రతి నెల త్రిఫ్ట్ కడుతూ చేనేత భీమా పథకం లో చేరి ఉన్నందున ప్రభుత్వం ద్వారా రావాల్సిన 5,00,000 ఐదు లక్షల రూపాయల చేనేత భీమా పథకం ద్వారా అందించాల్సిన



ఆర్థిక సహాయం తో పాటు దహన సంస్కారాలకు ఇవ్వాల్సిన 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించుటకు ఏర్పాట్లు చేయాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత్ రెడ్డి గారికి చేనేత సంఘం పర్సన్ ఇంచార్జ్ ఎలుగం సాంబయ్య లకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేష్,ఎలుగం సాంబయ్య,చిన్న కొమురయ్య,కూచన ఓదెలు,కూచన రవి,తుమ్మ రవి,లింగబత్తిని కోటిలింగం,శామంతుల స్వామి,చిప్ప యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### మల్లారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గా

## కటికి చిన్న సత్యం గారి తనయుడు కటికి నరసింహారావుగారి



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు మల్లారంలో బలమైన పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీ మరియు టిడిపి పార్టీ బలపరుస్తూ కటికి నరసింహారావు గారు నామినేషన్ వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి టిడిపి పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలోనే పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు ప్రతి కార్యకర్త కటికి నరసింహారావు విజయానికి తోడ్పడలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దుగ్గిదేవర వెంకటలాల్ కాంతరావు శ్రీను వెంకటరామారావు అద్దంకి వెంకటేశం కృష్ణయ్య సత్యం గురవులు పాల్గొన్నారు

## నిరుద్యోగులను మోసం చేసిన సీఎం , పర్యటన ను అడ్డుకుంటాం

## పట్టణ బి.ఆర్.ఎస్.వి అధ్యక్షులు దేవోజు హేమంత్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట, కుమార్ నర్సంపేట పట్టణ బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు దేవోజు హేమంత్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగాఈ సందర్భంగా వారు మాట్లాడుతూ - కేసిఆర్ హయాంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు తెచ్చిన నిధులతోనే శంకుస్థాపనలు ప్రారంభోత్సవలు చేస్తున్నారు అని తప్ప కొత్తగా నర్సంపేట నియోజకవర్గానికి మీరు ఇచ్చిన నిధులు ఏమిలేవు అని అన్నారు..మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు నియోజకవర్గంలోని పేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతిష్టాత్మకమైన మెడికల్ కాలేజీ తొ పాటు నర్సింగ్ కాలేజ్ సైనిక్ స్కూల్ %ఁ% అన్ని మండల కేంద్రాల్లో %ఁజ, డిజ%ఁ% మైనారిటీ గురుకుల పాఠశాలలు %ఁ% కళాశాలలు నర్సంపేట పట్టణంలో అన్ని వర్గాల విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు తీసుకొని వచ్చి ఈరోజు నర్సంపేట నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దినటువంటి ఘనత మా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి గారిది అని అన్నారుఅసెంబ్లీ ఎన్నికల నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు %ఁ% నిరుద్యోగ భృతి %ఁ% మహిళా విద్యార్థులకు స్కూటీలు %ఁ% 5 లక్షల రూపాయల విద్య భరోసా కార్డు ఇస్తామని మోసం చేసిన రేవంత్ రెడ్డి గారిని తప్పకుండా రేపటి ముఖ్యమంత్రి గారి పర్యటనను %దీ‌ాఁ% అధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాము..పెండింగ్ లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు..- విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి అన్నారు .విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ కాకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసే వరకు బిఆర్ఎస్వీ తరుపున మా పోరాటం ఆగదు అని తెలియజేశారు ...- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరుద్యోగులు ,విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో బానోతు ప్రవీణ్, బానోతు జీవన్,భూక్య ప్రశాంత్, మంకిడి సూర్యప్రకాష్,మంకిడి వికాస్, మంకిడి వెంకటేష్, హరీష్, సోలం శ్రీకాంత్,శివశంకర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు..



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం05 డిసెంబర్2025



## ఉల్లాస్ (అమ్మకు అక్షరమాల)

తరిగొప్పుల మండలం ప్రజాగొంతుక మేజర్ న్యూస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమం ను విజయవంతంగా అమలు చేయుట కొరకు తరిగొప్పుల మండలం లోని మండల సమాఖ్య కార్యాలయంలో %ఝావీ% నరేందర్ గారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా వయోజన విద్యా లైజన్ అధికారి ఆవుల విజయ్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం మన జిల్లాలో ప్రారంభమైన అమ్మకు అక్షర మాల (ఉల్లాస్)ప్రోగ్రాం ను %జజ% లు, %ఋూా% లు విజయవంతము చేసి తరిగొప్పుల మండలాన్ని జనగామ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలుపాలని అన్నారు. జిల్లాలోని నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించుట కొరకు వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉల్లాస్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందని , నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి , ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు %ూదీ% లకు మరియు %ఋూా% లకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన %జఌా% లచే శిక్షణ కార్యక్రమాలు పూర్తి ఐనందున ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని గ్రామ స్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉల్లాస్ %ఴ% టాస్ జనగామ జిల్లా ఇంచార్జి మురాల శంకర్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరైన %జజ% లు రామచంద్రం కుమార్,రాములు మరియు %ఋూా% లు కరుణ, మీనా, స్వర్ణ లత, మరియా, అరుణ్ తమ గ్రామాలలో వాలంటీర్లను , నిరక్షరాస్యులను సమన్వయపరిచి అక్షర కేంద్రాల ద్వారా వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అంకితభావంతో అందరూ కలిసి విజయవంతం చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తా



బిఆర్ఎస్ పార్టీసర్పంచ్ అభ్యర్థి ఆవుల నరసింహా వలిగొండ డిసెంబర్ 4 ప్రజా గొంతుక ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికల్లో గురునాథ్ పల్లి గ్రామంలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లపుడూ గ్రామానికి అండగా ఉండి సేవ చేస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆవుల నరసింహా అన్నారు.గురువారంనాడు గ్రామప్రజల తోమాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో గ్రామ సర్పంచిగా ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. మన గ్రామంలో సమస్యలు తెలిసిన వాడిని మీరు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామానికి సేవ చెయ్యడంమే ప్రథమ లక్యంగా పెట్టుకొని మీ ఇంటి పెద్ద కొడుకుగా నన్ను ఆశీర్వదించి ఓటేయండి.మీ అందరి చల్లని దీవేనాలే నాకు శ్రీ రామ రక్ష అన్నారు.తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద మనసుతో అలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశల వారీగా పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు తెలిపారు.పార్టీలకు అతితంగా తాను పని చేస్తానని పేర్కొన్నారు.ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు.

## నందినమ్మ పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవఫౌండేషన్‌లో అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి నందిని గారి పుట్టినరోజు సందర్భంగా మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కరివేద సుధాకర్ ఆధ్వర్యంలో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అమ్మ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చాలా రామకృష్ణ గద్దల నాని గద్దల రాజా, కొంగర రవి తదితరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి....

మనోహరాబాద్ 04డిసెంబర్(ప్రజా గొంతుక) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన వెంట డాక్టర్ హరిప్రసాద్,కోట తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా పీహెచ్సీ లోని అన్ని వార్డులు,పరికరాలు,రికార్డులను,మందులను నిల్వ చేసిన గదులను పరిశీలించారు.మందుల ఎక్స్పైరీ డేట్లను కూడా పరిశీలించారు.అనంతరం సిబ్బందితో రివ్యూ సమావేశంను నిర్వహించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు వైద్య సిబ్బందికి సూచించారు.గ్రామాల్లో ఆశా కార్యకర్తలు గర్భవతులకు అవసరమైన సేవలను అందించాలని ఆయన కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జోష్ణ దేవి,కె బాల నర్సయ్య,పీహెచ్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఎన్నికల నామినేషన్
### కేంద్రాలను పరిశీలించిన ఎండివో సందీప్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం నామినేషన్ కేంద్రంలో నామినేషన్ పరిస్థితులను సమీక్షించిన ఎంపిడివో సందీప్ కుమార్. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన కఠినంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. అనుమతి లేకుండా ఎవ్వరినీ నామినేషన్ కేంద్రంలోకి పంపవద్దని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ నిష్పక్షపాతంగా,శాంతియుతంగా,సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దేవలమ్మ నాగవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మజ,పీపల్ పహాడ్ పంచాయతీ కార్యదర్శి గీత,అల్లాపురం పంచాయతీ కార్యదర్శి రజిత,యానగంటి తండ పంచాయతీ కార్యదర్శి సురేష్,పారిజాత రమేష్ బిక్షం గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండల వ్యాప్తంగా
### గ్రామపంచాయతీల నామినేషన్ల షురూ

వెంకటాపురం, డిసెంబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్, : ములుగుజిల్లా,వెంకటాపురం మండల,పరిధిలోని 18 గ్రామ పంచాయతీల్లో మూడో విడత డిసెంబర్ 3 తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది ప్రతి గ్రామపంచాయతీ నామినేషన్ పత్రాలు తీసుకున్నారు. ఈసారి మొత్తం 25,336 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని ఎన్నికల అధికారులు తెలిపారు. వీరిలో పురుషులు 11,870 మంది, మహిళలు 13,485 మందిగా నమోదు కావడం విశేషం. మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే ఎక్కువగా ఉండటంతో ఎన్నికల వేళ మహిళా ఓటు కీలకంగా మారనుందని స్థానిక నేతలు భావిస్తున్నారు. మండలంలోని గ్రామ పంచాయతీలలో వెంకటాపురం మేజర్ పంచాయతి అత్యధికంగా 4,926 మంది ఓటర్లతో మొదటి స్థానంలో నిలిచింది. సూరవీడు పంచాయతి 2,068 మంది ఓటర్లతో రెండో స్థానంలో ఉంది. ఎన్నికల నిర్వహణ కోసం మండలవ్యాప్తంగా 166 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఈ స్టేషన్లకు కావాల్సిన పోలింగ్ మెటీరియల్ అన్నీ సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. మూడో తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుండగా, అధికార పార్టీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, వామపక్ష పార్టీలు సహా ఇతర రాజకీయ పార్టీల నాయకులు గెలుపు లక్ష్యంగా అభ్యర్థుల ఎంపికలో తీరిక లేకుండా ఉన్నారు. అభ్యర్థుల పేర్లను ఖరారు చేసిన పార్టీలు, వ్యూహాత్మకంగా వాటిని నామినేషన్ వేసే వరకు రహస్యంగా ఉంచి సరైన సమయానికి ప్రకటించేందుకు సిద్ధమవుతున్నాయి.







## శేరిలింగంపల్లి లో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 04 (ప్రజాగొంతుక) : డిసెంబర్ 3 ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి సర్కిల్ 20 డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి కొండాపూర్ మసీదు బండ ప్రభుత్వ కమిటీ హాల్ లో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమే కానీ ఆత్మ స్థైర్యానికి కాదన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో ఎదగాలని ప్రతి మూడు నెలలకు ఒకసారి దివ్యాంగులతో సమావేశమై వారి సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారిని మల్లేశ్వరి, సి ఓ. శ్రీకాంత్, జిహెచ్ఎంసి అధికారులు దివ్యాంగుల పట్టణ సమైక్య అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎంఉద్యోగులను ఏమి చేస్తుందిఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



-కాంటిజెంట్ వర్కర్లకు 26000 వేతనం ఇవ్వాలని మరియు ఔట్సోర్సింగ్ నుంచి కాంట్రాక్టు యధావిధిగా మార్పు చేసి న్యాయం చేయాలనీ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ దేవనబోయిన బాపు యాదవ్ డిమాండ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):తెలంగాణలో రాష్ట్రము 33 జిల్లాలలో ఎన్ హెచ్ ఎం అధికారుల వైఖరి వల్ల నాన్ పారామెడికల్ అయినటువంటి కాంటిజెంట్ వర్కర్ క్యాడర్ ఉద్యోగులకి చాలా నష్టం జరుగుతుంది.రీసెంట్ గా 1195 జీవోలో కాంటిజెంట్ వర్కర్ ను మల్టీ పర్పస్ వర్కర్ గా నాలుగో తరగతి ఉద్యోగిని కాంటాక్ట్ నుంచి ఔట్సోర్సింగ్ లోకి మార్చడం 2005లో జీవో నెంబర్ 7 ద్వారా డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ విత్ రోస్టర్ పాయింట్స్ లో సెలెక్ట్ అయ్యిము ఈ ఉద్యోగంలో చేరినారు అప్పుడు మంచి మంచి ఉద్యోగాలను వదులుకొని ఇది ఒక ప్రభుత్వ సంస్థ అని జాయిన్ అవ్వడం జరిగింది అప్పటి నుంచి ఇప్పటివరకు వారు ఎంతో కష్టపడి కేవలం 10400 వేల జీతంతో పని చేస్తున్నారు.కానీ అధికారుల మొండి వైఖరి వల్ల గతంలో 510 జీవోలో వేతనం పెరగలేదు. కేడర్ ఉద్యోగులకు నష్టం చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టు విక్రమార్క,వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ సర్వే సంగీత సత్యనారాయణ 1195 జీవో ని సవరణ చేసి మా కాంటిజెంట్ వర్కర్ ఉద్యోగులకు కేవలం 834 మంది తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల్లో పనిచేస్తున్నారు.వారికి న్యాయం చేయాలి మరియు సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వేడుకుంటున్నాము..జీవో నంబర్లు ప్రభుత్వం విడుదల కాంట్రాక్ట్ పద్ధతి లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కాంటిజెంట్ వర్కర్ లు అందరినీ అవుట్సోర్సింగ్ లో వేయడం ఎంత వరకు నిజం,వెంటనే జీ.ఓ.ను సవరించి కాంటిజెంట్ వర్కర్లకు న్యాయం చేయాలనీ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం)రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ దేవనబోయిన బాపు యాదవ్ మీడియా ద్వారా తెలయజేస్తునాము.

## ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి



ప్రజా గొంతుక డిసెంబర్ 4 సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 06.12.2025 రోజు నాడు దేవరకొండ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎ . రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నారు.కావున దేవరకొండ నియోజక వర్గ ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, మహిళా విభాగ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# శ్రీ గురు పీఠంలో దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 4:మెదక్ జిల్లా.శివంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో నూతనంగా నెలకొల్పిన శ్రీ గురు పీఠంలో కొలువైన శ్రీ దత్తాత్రేయ స్వామి శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీ దత్త జయంతి పురస్కరించుకొని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగొని రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు పండితుల ఆధ్వర్యంలో ఘనంగా దత్త జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి జిల్లా సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎక్కడలేని విధంగా శ్రీ దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా ఆలయాలను నిర్మించడంతో భక్తులకు భక్తి భావం కల్పించారు.దైవ అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో మంచి జరగాలని భగవంతుని వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,ట్రస్ట్ సభ్యులు బిక్షపతి యాదవ్,నోముల హనుమంత్ గుప్తా,స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, అన్నదాత శెట్టిపల్లి బిక్షపతి గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేశారు వచ్చిన భక్తులకు ఆలయ పండితులు శక్తి తివారి, ఆశు తివారీ, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# పెంచికలపేట బిజెపి అభ్యర్థి వేల్పుగొండ శాంతా రవి నామినేషన్

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(డిసెంబర్03) :హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలోని బిజెపి జిల్లా నాయకులకు మండల పదాధికారులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచి వార్డ్ మెంబర్లు స్థానాలకు పోటీ చేయాల్సిందిగా స్థానిక ఎన్నికల ఆత్మకూరు మండలం ఇన్చార్జి డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు ఆత్మకూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ కొంతమంది నాయకులు బిజెపి బీఆర్ఎస్ పార్టీ మండలంలో అలయన్స్ అయిందని బూటకపు ప్రచారం చేస్తున్నారు బీజేపీ కి ప్రజలలో వస్తున్నటువంటి ఆదరణను చూసి తట్టుకోలేక అబద్దం ప్రచారం చేస్తున్నారు అలాంటి ప్రచారాన్ని మండలంలో ఎవరు నమ్మవద్దని కోరడం జరిగింది మండలంలో అన్ని గ్రామాల్లో పోటీ చేయాల్సిందిగా జిల్లా నాయకులు మండల నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని అన్నారు పెంచికలపేట సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసినటువంటి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి వేల్పుగొండ శాంత రవి ,నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మండల ప్రజలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి టింగిల్ కారి సత్యనారాయణ,బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి ,మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు, కొలగాని సుధాకర్, బోల్లికొండ వెంకటేశ్వర్లు, ఇలసరపు రత్నాకర్, అల్లి మహేందర్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మాయి పల్లి గ్రామంలో 5వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

ప్రజా గొంతుక న్యూస్,చిన్నంబావి,డిసెంబర్ 04:-చిన్నంబావి మండలం అమ్మాయి పల్లి గ్రామ పంచాయతీ 5వ వార్డు సభ్యునిగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా చారకొండ బాబు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా క్లస్టర్ వెలగొండ గ్రామపంచాయతీలో నామినేషన్ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చిన గ్రామ పంచాయతీ ప్రజలు తనను ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వారు అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలకు నేను మనస్ఫూర్తిగా సేవ చేయడానికి ఉపయోగపడతామని చెప్పారు. గ్రామాన్ని తన వంతు అభివృద్ధి కి సహాయపడతానని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూర స్వామి, బండారు స్వామి, దర్గయ్య బండారి, బచ్చలకూర శివ, బచ్చలకూర అశోకు, డబ్బా నరసింహ, నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు .

# సమితి సింగారం మేజర్ పంచాయతీ.1, 2, 3వ వార్డుల్లో ఇంటింటికి ప్రచారం లో పాల్గొన్న పినపాక పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/4 సమితి సింగారం పంచాయితీ.సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ 1, 2, 3వ వార్డుల్లో కాంగ్రెస్ ప్రచారం నేడు భారీ ఉత్సాహంతో జరిగింది. సర్పంచ్ అభ్యర్థి కలబోయిన మాధవరావు ముందుండి గడపగడపకు ప్రచారం చేస్తూ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే. పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ కార్యక్రమాల అమలుఇవన్నీ సాధ్యమవ్వాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలనే సందేశాన్ని ఆయన బలంగా ప్రజలకు చెప్పారు.అభివృద్ధి వేగం పెరగాలంటే%"% కాంగ్రెస్ చేతిలో గ్రామ భవిష్యత్తు సురక్షితం!" అని స్పష్టం చేశారు. వార్డు మెంబర్ అభ్యర్థులు గాండ్ల సురేష్ , ఇస్లావత్ వాలి , సూరనేని సంధ్య కూడా ప్రజలను కలుసుకుంటూ, కాంగ్రెస్ గెలిస్తే గ్రామానికి లభించే ప్రయోజనాలను వివరించారు. శుద్ధమైన తాగునీరు రహదారి%-%డ్రైనేజ్ సదుపాయాల మెరుగుదలస్ట్రీట్ లైట్స్ అభివృద్ధి పేద%-%మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమ పథకాలుగ్రామంలో కొత్త అభివృద్ధి ప్రాజెక్టులు అభ్యర్థులు చెప్పిన ఈ ప్రణాళికలు ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచాయి.ప్రతి ఇంటి వద్ద కాంగ్రెస్ అభ్యర్థులకు లభించిన మంచి స్పందన ప్రచారానికి మరింత జోష్ నింపింది."కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే గ్రామ అభ్యున్నతి దిశలో పెద్ద అడుగు" అని అభ్యర్థులు ప్రకటించగా ప్రజలు అందంగా స్పందించారు అని తెలిపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , కాటబోయిన నాగేశ్వరరావు , మైనార్టీ అధ్యక్షులు

# రేవంత్ స్వామికి ఘన స్వాగతం పలికినశివంపేటఅయ్యప్పస్వాములు



రేవంత్ స్వామిని శాలువాతో సత్కరించిన పబ్బ మహేష్ గుప్తా, మరియు వారాల గణేష్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 4: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన సోంసాని రేవంత్ అయ్యప్ప స్వామికి ప్రియభక్తుడు అతడు గత అక్టోబర్ 26న అయ్యప్ప స్వామి దీక్షను స్వీకరించారు. సికింద్రాబాద్ బషీర్ బగ్ అమ్మవారి దేవాలయం నుంచి ఆ ప్రాంతానికి చెందిన అయ్యప్ప స్వాములతో కలిసి రోజుకు 40 నుంచి 45 కిలోమీటర్లు చొప్పున 38 రోజులలో శబరిమాల పులిమేడు మార్గం నుంచి స్వామివారి సన్నిధికి పాదయాత్ర గా చేరుకొని సన్నిధానంలో అయ్యప్ప స్వామికి ఇరుముడి సమర్పించి, స్వామివారిని దర్శించుకున్నారు. సుమారు 1300 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేశారు. అయ్యప్ప స్వామి దీక్షను స్వీకరించిన గదా స్వామి అయిన రేవంత్ 40వ రోజున తన స్వగ్రామమైన శివ్వంపేట కు చేరుకోగా శివంపేట సన్నిధానానికి చెందిన అయ్యప్ప స్వాములు అందరూ తూప్రాన్- నర్సాపూర్ ప్రధాన రోడ్డుపైకి చేరుకొని గురువారం ఉదయం 11 గంటలకు రేవంత్ స్వామి అక్కడికి రాగానే డిజె సౌండ్, పటాకుల శబ్దాలు, అయ్యప్ప స్వామి శరణు ఘోషలతో రేవంత్ స్వామికి ఘన స్వాగతం పలికారు. రేవంత్ అయ్యప్ప దీక్ష స్వామి వారి పాదాలకు పాలతో కడిగారు. అదేవిధంగా గ్రామస్తులు మహిళలు నీళ్ల బిందెల సాకాలతో ఘన స్వాగతం పలికారు. తన పాదయాత్ర సహకరించిన సన్నిధానం స్వాములకు, బషీర్ బగ్ స్వాములకు రేవంత్ అయ్యప్ప స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వజ్జ శ్రీనివాస్, ఇసుగారి అరుణ్, శెట్టిపల్లి రాములు, వజ్జ రాజు, పంబళ్ల సందీప్, పేరు స్వాములు శేరిపల్లి నరేష్, పంబళ్ల అజయ్, గాధస్వాములు వజ్జ ప్రవీణ్, రేవంత్, వజ్జ నాగరాజు, ఇసుగారి వంశీ, గంట స్వాములు వజ్జ నిరంజన్, కాంలేగారి శ్రీనివాస్, జోగిని నవీన్, వంజరి సాయి, వారాల సాయి, తన్నీరు గణేష్, పంబళ్ల రాము, కత్తి స్వాములు కుమ్మరి బాలాజీ, బాల్కంపేట మహేశ్, వంజరి శ్యామ్, కాన్నే స్వాములు వజ్జ శ్రవణ్, మీనాజీ పేట ధన్ రాజ్, ఇసుగారి కార్తీక్, సదాల శివుడు, సోంసాని నాగరాజు, పంబళ్ల హర్షిత్ లతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు, సాధారణ స్వాములు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

:-చిన్నంబావి మండల అగ్రికల్చర్ ఏ ఈ ఓ సాయి రెడ్డి :- మండల మహిళా సమాఖ్య సీసీ కే.శ్యామల ప్రజా గొంతుక న్యూస్,చిన్నంబావి, డిసెంబర్ 04:-చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశనుసారముగా ఖరీఫ్ ( 2025-26) సీజన్ లో భాగంగా చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం, గూడెం, పెద్దదగడ, చిన్న దగడ గ్రామపంచాయతీ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అగ్రికల్చర్ ఆఫీసర్, సాయి రెడ్డి సీసీ కే.శ్యామల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రకం 2389 రూపాయలు, కామన్ రకం 2369 ఉంటుందని తెలిపారు. బోనస్ 500 క్వింటాల్ కు ధాన్యంలో తేమ శాతం 14 కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలని, వరి ధాన్యం రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐకెపి ఆధ్వర్యంలో జరిగిన కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్, సీసీలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, గ్రామ రైతులు, మహిళా సంఘాల సభ్యులు, బుక్ కీపర్ నరసింహ, గూడెం శాంతయ్య, చిన్నదగడ కురుమయ్య, బెక్కెం నరసింహ భూకీపర్లు పాల్గొన్నారు.



# అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన శేఖర్



ప్రజా గొంతుక / మల్యాల డిసెంబర్ 04 జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో డెలివరీ కోసం అడ్మిట్ అయిన మల్యాల మండల కేంద్రానికి చెందిన మహిళ కి అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం కావడంతో సమాచారం అందుకున్న మల్యాల మండల రక్తదాత బొట్ల శేఖర్ స్వచ్ఛందంగా స్పందించి జగిత్యాలలో ఉన్న బ్లడ్ బ్యాంక్ కి చేరుకొని రక్తం అందజేశారు. ఈ సందర్భంగా వీరికి మల్యాల బ్లడ్ డోనార్స్ నుండి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు వీరిని పలువురు అభినందించారు

## 6 గ్యారంటీలు, 66 హామీలలో ఎన్ని నెరవేర్చారో

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలి : రవికుమార్ యాదవ్





శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 04 (ప్రజాగొంతుక) : ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రభుత్వం విజయోత్సవాలు, వారోత్సవాలు నిర్వహించడం సరికాదని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి, ఇంచార్జి రవికుమార్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు, 66 హామీలలో ఎన్ని అమలు చేశారో ప్రజలకు వివరించే ధైర్యం లేదని ఆయన విమర్శించారు. మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో జిల్లా, డివిజన్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసిందని, రైతులు, బీసీలు, యువత, మహిళలు, విద్యార్థులు అందరూ నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు అన్న పేరు చెప్పి వెన్నుపోటు పొడిచిందని, యువతకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు విద్యా భరోసా, మహిళలకు నెలకు రూ. 2500, పెళ్లికి లక్ష రూపాయలు, తులం బంగారం వంటి హామీలను అమలు చేయలేక ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అధికారాన్ని, పోలీసులను దుర్వినియోగం చేసి రిగ్గింగ్ ద్వారా గెలిచామని చేసుకుంటున్న సంబరాలు ప్రజల కళ్లలో పొగలు కమ్మేలా చేస్తున్నాయని అన్నారు. "బీఆర్ఎస్‌ను ప్రజలు ఎలా గద్దె దించినారో, కాంగ్రెస్‌ను కూడా ఎన్నికలు వచ్చినప్పుడు తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారు" అని అన్నారు. రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా వంచక పాలనపై ఇందిరాపార్క్, ధర్నాచౌక్ వద్ద జరగబోయే మహాధర్నా కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలివెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, కార్యదర్శి మాణిక్ రావు, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, గోపాల్ రావు, డివిజన్ అధ్యక్షులు అరవింద్, శివాసింగ్, వేణుగోపాల్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు పద్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం05 డిసెంబర్2025

## మీ చిన్న ఆర్థిక సాయం యువ క్రీడాకారుడి భవిష్యత్తు



జగిత్యాల జిల్లా డిసెంబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడుదాసరి విజయ్ తండ్రి మల్లేశం, అను క్రీడాకారుడు గొల్లపల్లి గ్రౌండ్‌లో ఫ్రెండ్షిప్ మ్యాచ్ ఆడుతున్న సమయంలోఅకస్మాత్తుగా కిందపడి చేతి విరిగే ప్రమాదానికి గురయ్యాడు.విజయ్ ఎంతో పేద కుటుంబానికి చెందిన యువ క్రీడాకారుడు. గత 8 నెలల క్రితం ఆయన తండ్రి మరణంతో కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ప్రస్తుతం విజయ్‌కు చికిత్స, శస్త్రచికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితి.ఈ క్లిష్ట సమయంలో మానవతా దృక్పథంతో దాతలు ముందుకు వచ్చి సహాయ హస్తం అందించాలని అభ్యర్థిస్తున్నాము.ఒక యువకుడి జీవితం, అతని భవిష్యత్తు చీకటిలో కలిసిపోకుండా,మీ చిన్న సహాయం కూడా అతనికి గొప్ప ప్రాణాధారం అవుతుంది.ఆర్థిక సహాయం అందించగలరు:మీరు అందించే సహాయం విజయ్ తిరిగి నిలబడేందుకు అమూల్యమైన తోడ్పాటు అవుతుంది.క్రీడాకారుని పరామర్శించిన జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ గురజాల బుచ్చిరెడ్డి తన వంతుగా ఆర్థిక సాయం అందించారు గొల్లపల్లి మండలం సీనియర్ క్రీడాకారుడు తాజోద్దీన్ ఫోన్ పే గూగుల్ పే నెంబర్ 9573062105 పంపగలరని తెలిపారు



## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేద్దాం..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని వివిఎస్ ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుడుగు రేణుక కమలాకర్ సర్పంచ్ బరిలో ఉన్నారు. బచ్చన్నపేట మండలం వీఎస్ఆర్ నగర్ గ్రామంలో నిత్యం ప్రజల్లో ఉంటామని, ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని గొడుగు రేణుక కమలాకర్ అన్నారు. గ్రామానికి సర్పంచి గా ప్రభుత్వం అందించే నిధులతో పాటు తమ వంతు సేవలు అందించి, గ్రామ అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా, గ్రామాన్ని ప్రభుత్వ, ప్రజల దృష్టిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన జీవితాశయంగా కృషి చేస్తామని వెల్లడించారు.



## ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించి గెలిపించండి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామ సర్పంచ్ అభ్యర్థి కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ గ్రామ ప్రజలకు తమ అభ్యర్థన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాసేవ కోసం నిత్యం మీలో కలిసి ఉన్నామని, ప్రతి కుటుంబ ఆపదలో మీకు అండగా కొనసాగామని, గ్రామ ప్రజల సమస్యను నా సమస్య భావించి మీకు చేదోడుగా ఉన్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సేవ చేయడం కోసమైనా ముందంజలో ఉన్నామని, గత కొంతకాలంగా గ్రామంలో ఎవరికీ ఎలాంటి సహాయం కావాలన్నా ముందుండి చేశామని పేర్కొన్నారు. ముఖ్యంగా, పేదింటి పెళ్లిళ్లలో పెద్దనల, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు బాసటగా, దురదృష్టవశాత్తు మృతి చెందిన కుటుంబాలకు అండగా, గ్రామానికి సర్పంచిగా గెలిచి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి గ్రామ రూపులేఖలు మార్చే అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలను కోరారు.

## తమ్ముడపల్లి సర్పంచ్ బరిలో ఏలుగల శ్రీనివాస్



ప్రజా గొంతుక బచ్చన్నపేటమండలం:బచ్చన్నపేట మండలంలోని, తమ్మడపల్లి గ్రామం నుండి గ్రామ ప్రజల మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా ఏలుగల శ్రీనివాస్ బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏలుగు శ్రీనివాస్గ్రామ ప్రజల ఆశీస్సులు, నమ్మకం నాకు పెద్ద బలం. తమ్మడపల్లి గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని శక్తివంచనలేక పనిచేస్తాను. పారదర్శక పరిపాలన, శుద్ధి నీరు, రహదారులు, విద్యాసౌకర్యాల అభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతం ఇవన్నీ మా ప్రాధాన్యతలు అని తెలిపారు.యువకుడిగా, కష్టపడే నాయకుడిగా, గ్రామ సమస్యలు అవగాహన ఉన్న వ్యక్తిగా నన్ను సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు



## విద్యావంతుని గుర్తించి గెలిపించండి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం చదువుకున్న వ్యక్తిని సర్పంచిగా గెలిపించుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందని బచ్చన్నపేట సర్పంచ్ అభ్యర్థి పైసా రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా కోతులు, కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నదని తనను ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే ఆ సమస్య పరిష్కారానికి ముందుండి మార్గం చూపుతానని మాటిచ్చారు. బచ్చన్నపేటలో నిత్యం నుండి ప్రజల సమస్యలపై అవగాహన కలిగి ఉన్న వ్యక్తిని ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామం నుండి ప్రతి సమస్యను పరిష్కరిస్తాను అని తెలియజేశారు.

## నా రాజకీయ జీవితం ప్రజాసేవకే...

### ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ అభ్యర్థిగా నిలబడుతున్న...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజల ,నాయకుల, కార్యకర్తల, ఆశీర్వాదంతో బచ్చన్నపేట సర్పంచ్ అభ్యర్థిగా నిలబడుతున్నానని ప్రజలు ఆశీర్వదిస్తే కలిసి అభివృద్ధి చేద్దామని అల్వాల ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు సుమారు 30 సంవత్సరాల నుండి రాజకీయంలో ఉండి నా జీవితం మొత్తం ప్రజల కోసమే ప్రజల సేవ కోసమే పని చేశానని మరోసారి రాజకీయంగా ఈ సర్పంచ్ అవకాశం వచ్చినందున సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మాటిచ్చారు. ప్రజలకున్న సమస్యలు పరిష్కరించినప్పుడే అసలైన రాజకీయ జీవితం జీవితానికి అర్థమని, ప్రజాసేవ కోసమే సర్పంచ్ గా నిలబడి ప్రజల మద్దతుతో గెలిచిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ప్రజలు గుర్తించి ఓట్లు వేసి గెలిపించాలని వేడుకున్నారు.

## ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం..

### సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సుందరగిరి సత్యనారాయణ



ప్రజా గొంతుక డెస్క్ సిద్దిపేట జిల్లా ,మద్దూరు మండలం మర్మాముల గ్రామం కాంగ్రెస్ పార్టీ నుండి గ్రామ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందరగిరి సత్యనారాయణ గౌడ్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని, తనకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్న ఒక్కసారి పిలిస్తే చాలు మీ ముందుకు వస్తానని మీ సమస్య విని సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కరించే బాధ్యత నాదని అన్నారు. స్థానికంగా ఉండి సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తినని వచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.